

# నేటిధాత్రి

నిష్పక్షపాత పత్రిక (tagline)

22ND ANNIVERSARY

తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

శనివారం 05-09-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 145 రూ॥ 6.00






ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive


# పేదరికం కష్టాల నుంచి...

# బిలియనీర్ స్థాయి వరకు...

## మై హోమ్స్ రామేశ్వరరావు విజయ ప్రస్థానం



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘువేందర్ రావ్
9063524136, 9908658888











- చదువుకోసం మైళ్ల కొద్దీ నడిచిన బాల్యం
- హోమియో డాక్టరుగా చాలీచాలని జీవనం
- రిస్క్ తీసుకొని కొన్న భూమి దశనే మార్చేసింది
- రియల్ ఎస్టేట్ రంగంలో ప్రవేశం
- మైహోమ్స్ స్థాపన
- మహా సిమెంట్ పరిశ్రమ స్థాపన
- శ్రీశ్రీశ్రీ చినజీయర్ స్వామితో పరిచయం
- ఆధ్యాత్మిక చింతన వైపు అడుగులు
- చిన్న జీయర్ స్వామికి అనుంగు శిష్యుడు
- పేద విద్యార్థుల కోసం స్కూళ్ల ఏర్పాటు
- అంతర్జాతీయ ప్రమాణాలతో 'మెరు ఇంటర్నేషనల్ స్కూల్' స్థాపన
- జిమ్స్ మెడికల్ సైన్సెస్ సంస్థ ఏర్పాటు
- ముచ్చింతల్‌లో 216 అడుగుల శ్రీ రామానుజాచార్యుల విగ్రహం ఏర్పాటు
- సీఎస్ఆర్ కింద సామాజిక సేవ
- మీడియా రంగంలో ప్రవేశం
- మైహోమ్ రామేశ్వరరావు జీవితం స్ఫూర్తిదాయకం

**హైదరాబాద్, నేటిధాత్రి:**

మై హోమ్ గ్రూప్ అధినేత డాక్టర్ జూపల్లి రామేశ్వరరావు ఒక సాధారణ హోమియోపతి డాక్టర్ స్థాయి నుండి నేడు తెలంగాణలోనే అత్యంత ధనవంతులలో ఒకరిగా, వేల కోట్ల సామ్రాజ్యానికి అధిపతిగా ఎదిగిన ప్రస్థానం ఎందరికో స్ఫూర్తిదాయకం. ప్రస్తుతం ఆయన నికర ఆస్తి విలువరూ. 20,000 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. ఆయన విజయ ప్రస్థానం మొదటి నుండి ఎలా సాగిందో ఇక్కడ చూద్దాం.

ఆయన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా (ప్రస్తుతం నాగర్‌కర్నూల్ జిల్లా) కల్వకుర్తి మండలానికి చెందిన కుడిక్కిల్ల గ్రామంలో ఒక సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. కుడిక్కిల్ల గ్రామం నల్లమల అడవుల ప్రాంతానికి సమీపంలో ఉండేది. ఆ రోజుల్లో అక్కడ కనీస వసతులు, రోడ్లు, రవాణా సౌకర్యాలు అస్సలు వుండేవి కావు. ఆయన చిన్న వయసులోనే తండ్రి మరణించారు. దాంతో కుటుంబ భారం, వ్యవసాయ పనులు తల్లిపై పడ్డా యి. ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు.కుడిక్కిల్ల గ్రామంలో ప్రాథమిక విద్య పూర్తి చేసిన తర్వాత, పైచదువుల కోసం ఆయన ప్రతిరోజూ కల్వకుర్తి పట్టణానికి సుమారు 7 నుండి 8 కిలోమీటర్లు నడిచి వెళ్లేవారు. సరైన రవాణా సౌకర్యాలు, చెప్పులు కూడా లేని ఆ రోజుల్లో.. తీవ్రమైన ఎండను, వానను లెక్కచేయకుండా చదువుపై ఉన్న పట్టుదలతోనే ఆయన రోజూ అంత దూరం ప్రయాణించారు. ఆ పల్లెటూరి క్రమశిక్షణే ఆయనను జీవితంలో అంతటి ఎత్తుకు ఎదిగేలా చేసింది. తండ్రి లేకపోవడంతో కుటుంబానికి స్థిరమైన ఆదాయం ఉండేది కాదు. కేవలం వ్యవసాయంపైనే ఆధారపడటం వల్ల పుస్తకాలు, ఫీజుల కోసం చాలా ఇబ్బందులు పడ్డారు. కానీ, చదువుపై ఉన్న విపరీతమైన ఆసక్తి వల్ల ఆయన ఎప్పుడూ వెనకడుగు వేయలేదు.

8లో







# నేటిధాత్రి ®

22ND ANNIVERSARY

తెలుగు వార్త పత్రిక



శనివారం 05-09-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 145 రూ॥ 6.00



MY HOME GROUP · MY HOME JEWEL · MY HOME Bhooja · MY HOME AVATAR · MY HOME VIHANGA · MY HOME Krishé







# From the hardships of poverty to billionaire status...

## The successful journey of My Home's Rameswar Rao












- A childhood spent walking miles for education
- A modest livelihood as a homeopathic doctor
- A risk taken on a land purchase changed his destiny
- Entry into the real estate sector
- Founding of My Home
- Establishment of Maha Cement Industries
- Association with Sri Sri Sri Chinna Jeeyar Swamy
- Steps towards spirituality
- A close disciple of Chinna Jeeyar Swamy
- Setting up schools for underprivileged students
- Establishing 'Meru International School' with international standards
- Founding the JIMS Medical Sciences institution
- Erecting the 216-foot statue of Sri Ramanujacharya at Muchintal
- Social service through CSR initiatives
- Entry into the media sector
- The inspiring life of My Home Rameswar Rao

**Hyderabad , NetiDhathri :**
The journey of Dr. Jupally Rameswar Rao—head of the My Home Group—from an ordinary homeopathic doctor to one of the wealthiest individuals in Telangana and the leader of a multi-thousand-crore empire is truly inspiring. His net worth is currently estimated to exceed ₹ 20,000 crore. Let us look at how his journey to success unfolded. He was born into an ordinary farming family in Kudkilla village, located in the Kalwakurthy Mandal of the erstwhile Mahabubnagar district (now Nagarkurnool district). Kudkilla village was situated near the Nallamala forest region. In those days, the area lacked basic amenities, proper roads, and transport facilities. He lost his father at a young age, placing the burden of the family and agricultural work on his mother; they faced significant financial hardships. After completing his primary education in Kudkilla village, he used to walk about 7 to 8 kilometers daily to Kalwakurthy town for higher studies. In an era devoid of adequate transport or even footwear, he made this long journey every day—undeterred by scorching heat or heavy rain—driven solely by his determination to study. It was the discipline instilled by village life that enabled him to rise to such great heights later in life. With his father gone, the family lacked a steady income; relying solely on agriculture meant struggling to afford books and fees. Yet, his immense passion for education ensured he never wavered.

### Arrival in Hyderabad

Having completed his schooling with determination, he came to Hyderabad with the goal of becoming a doctor. He secured a seat at the Government Potti Sriramulu Nehru Homoeopathy Medical College and successfully completed his graduation in Homoeopathy (BHMS). Initially, upon arriving in Hyderabad, he lacked proper accommodation and stayed in the college hostel while pursuing his studies. With limited funds, he had to live very frugally, even for basic necessities. It was during his college days that his leadership qualities began to emerge. He rose to prominence as a student union leader by championing causes related to student issues and hostel facilities, leading numerous strikes and protests. His involvement in student politics enabled him to build connections with various politicians and businesspeople in Hyderabad—relationships that would later serve as the foundation for his business career. Moreover, the hardships and struggles he endured during his college years instilled in him a profound understanding of life and honed the management skills necessary to helm a vast business empire. Having personally faced significant challenges in his own education, he now places great importance on the educational sector; he established the 'Meru International School'—which meets international standards—to provide quality education to thousands of children.

### Starting a Clinic in a Small Room

Upon completing his medical education in homeopathy, he rented a small room near the Dilsukhnagar crossroads in Hyderabad and opened a clinic. At that time, the Dilsukhnagar area was not as developed as it is today. Because he provided quality medical care at an affordable cost, patients from surrounding villages and localities flocked to his clinic. He quickly earned a reputation as a trustworthy doctor. However, despite his professional acclaim, the income generated from his homeopathy practice was quite limited; his family had to make ends meet with a monthly income of just a few thousand rupees (less than ₹ 15,000). His patients included not only the general public but also local land developers and real estate businessmen. While administering treatment, Rameswar Rao would inquire about the land trade and the growth of the real estate sector in Hyderabad. These interactions sparked his interest in the real estate industry. He realized that while a doctor could only cure ailments, the business world offered the right path to achieve financial stability and create large-scale employment opportunities for others.

### A Single 'Bold Move' That Changed His Path!

During the time he was running the clinic, a friend—who was also a patient—advised him that land prices on the outskirts of Hyderabad were rising and suggested it would be a good investment. At that point, however, Rameswar Rao did not have the substantial capital required for such an investment. However, anticipating the city's expansion, he worked hard to mobilize ₹ 50,000. With those funds, he purchased a small plot of land in the eastern part of Hyderabad (in the vicinity of Dilsukhnagar or Hayathnagar). Shortly after the purchase, the area witnessed unexpected development, causing land prices to skyrocket; the value of his land appreciated threefold (300%). This initial success instilled in him the confidence and courage to pursue the real estate sector. Encouraged by the profits from this first deal, he decided to venture into real estate on a large scale rather than limiting himself to his clinic. Thus, the foundation for "My Home Constructions" was laid in 1981. At that time, the real estate sector was plagued by issues such as poor quality and delayed project deliveries. Rameswar Rao adopted "quality, punctuality, and customer trust" as the guiding principles of his business. He began his journey with small apartment projects in the Dilsukhnagar and Saroornagar areas. Impressed by the quality of the homes built, customers began to place their trust in My Home. He foresaw the impending rise of the IT sector in Hyderabad during the late 1990s and early 2000s. Consequently, he acquired land in West Hyderabad (Gachibowli, Madhapur, and Miyapur) and developed massive 'Mindspace' projects and mega gated communities. 'My Home Jewel,' constructed in Miyapur with over 2,000 flats, set a record at the time as one of Hyderabad's largest gated communities. Subsequent projects like Vihanga, Avatar, Bhooja, and Krishe cemented the 'My Home' brand as a byword for luxury.

### In-house Cement Plant

While constructing massive apartment complexes and gated communities through My Home Constructions, cement shortages and price fluctuations emerged as major challenges. He believed that owning a cement plant was essential to maintaining quality in construction—a business strategy known as 'backward integration,' where a company produces its own raw materials. In 1998, after identifying high-quality limestone reserves at Mellacheruvu in Nalgonda district (now in Suryapet district), he established My Home Industries Private Limited (MHICL) and launched the product under the brand name 'Maha Cement.' By refusing to compromise on quality, the brand quickly earned the trust of both builders and the general public. Observing the growth of Maha Cement, CRH plc—an international cement giant based in Ireland—acquired a 50% stake in My Home Industries in 2008 through a significant investment. Through this partnership, the integration of world-class technology and management practices has boosted Maha Cement's production capacity fivefold. Starting with an annual capacity of a few hundred thousand tonnes, the company has grown to produce over 10 million tonnes of cement annually through its plants in Andhra Pradesh, Telangana, and Tamil Nadu. Today, Maha Cement stands as one of the top-selling cement brands, not only in the Telugu states but also in Tamil Nadu, Karnataka, Kerala, and Odisha.

### Focus on the Media Sector

After establishing undisputed dominance in the real estate and cement sectors, Dr. Jupally Rameswar Rao turned his attention to the highly influential media and entertainment industry. As part of its strategy to enter the media space, My Home Group initially invested in '10TV,' a prominent Telugu news channel. Subsequently, the group acquired a majority stake and assumed full management control of the channel. In August 2018, My Home Group made a major splash in the media industry; jointly with Megha Engineering (MEIL), it acquired a majority stake (over 90%) in Associated Broadcasting Company Private Limited (ABCL), the parent company of the TV9 network. This partnership brought the country's largest news network—comprising channels in Telugu, Kannada, Marathi, Gujarati, and Bengali, as well as 'TV9 Bharatvarsh' (the nation's number one Hindi news channel)—into My Home Group's portfolio.

### Launch of 'aha' OTT Platform in Partnership with Geetha Arts

My Home Group foresaw the surging demand for digital entertainment during the COVID-19 pandemic. In 2020, the group partnered with renowned producer Allu Aravind's 'Geetha Arts' to launch 'aha,' an OTT platform dedicated exclusively to Telugu content. My Home Group has invested heavily in this joint venture. Currently, 'Aha' is expanding beyond Telugu into Tamil and is surging ahead in the regional OTT sector with millions of subscribers. Thus, My Home Group has achieved success not only in home construction but also in the news sector—influencing public thought—and the entertainment sector, where it engages audiences.

### Venturing into Social and Spiritual Spheres

Beyond his role as a businessman, Dr. Jupally Rameswar Rao is actively involved in social and spiritual spheres. Spirituality holds a place of great importance in his life; notably, he is a devoted follower of the renowned Vaishnava guru, Sri Sri Sri Tridandi Chinna Jeeyar Swamy. Rameswar Rao and My Home Group played a pivotal role in the construction of the 216-foot 'Statue of Equality' (depicting Sri Ramanu jacharya) at Muchintal (Sri Ramanagaram) on the outskirts of Hyderabad. This center was established to propagate the message of the 11th-century social reformer Ramanujacharya—specifically, the concept of equality among all people—to the world. For this project, My Home Group not only donated hundreds of crores of rupees but also personally supervised the entire construction process.

### A Sacred Guru-Disciple Bond

The Guru-disciple relationship between Dr. Jupally Rameswar Rao and Sri Sri Sri Tridandi Chinna Jeeyar Swamy is truly unique and sacred. The spiritual journey that transformed Rameswar Rao from an ordinary businessman into one of Swamy's closest confidants and principal disciples is fascinating. Their respective journeys began in Hyderabad during the late 1970s and early 1980s. While Rameswar Rao was transitioning from his homeopathy practice into the real estate sector (1981), Sri Chinna Jeeyar Swamy embraced *Sanyasa* (ascetic life) in 1980 and began propagating the Vaishnava tradition. Rameswar Rao had harbored a deep affinity for Vedic culture and spiritual activities since childhood; it was during a spiritual gathering that he first met Chinna Jeeyar Swamy. Swamy noticed that Rameswar Rao was devoid of the ego often found in businessmen. He was deeply impressed by Rameswar Rao's humility and devotion to his Guru—qualities rooted in the belief that his business success was entirely due to Divine grace. Swamy also admired the way Rameswar Rao treated his employees like members of his own family. As a homeopathic doctor, Rameswar Rao had long desired to use his earnings for the healthcare of the underprivileged. Drawn to Chinna Jeeyar Swamy's vision of social service, Rameswar Rao became a partner in Swamy's Jeeyar Educational Trust (JET). Through their collaboration, they established the JIMS Homeopathy Hospital and Medical College at the JIVA (Jeeyar Integrated Vedic Academy) Ashram near Shamshabad, initiating the provision of free medical care to thousands of underprivileged people. A historic testament to this Guru-disciple bond is the 216-foot statue of Sri Ramanujacharya erected at Muchintal. It was Swamiji's resolve to install a statue of Ramanujacharya, a visionary who proclaimed as early as the 11th century that all individuals in society are equal. To realize his Guru's dream, Rameswar Rao offered 45 acres of his own highly valuable land at Muchintal as *Guru Dakshina* (an offering to the teacher). Leveraging the technical and financial resources of the My Home Group, and under Swamiji's supervision, this magnificent spiritual complex was constructed. Today, Rameswar Rao stands not merely as a businessman but as an exemplary disciple, remaining at the forefront of every spiritual journey and service initiative undertaken by Chinna Jeeyar Swamiji.

### Netra Vidyalayam and Cancer Screening Camps

Under the guidance of Sri Sri Sri Tridandi Chinna Jeeyar Swamiji and in partnership with Dr. Jupally Rameswar Rao's My Home Group, two remarkable social service initiatives—Netra Vidyalayam and free cancer screening camps—are being conducted. An educational institution named 'Netra Vidyalayam' was established to bring the light of literacy and knowledge into the lives of visually impaired children. Moving beyond standard Braille, these children are provided with modern digital education using laptops and computers equipped with specialized software. Hundreds of visually impaired students studying here receive free education, quality meals, and hostel accommodation. The institution goes beyond school-level education by running a dedicated degree and postgraduate college for visually impaired students; consequently, these students now compete with their sighted peers in the field of technology.

Free medical camps are organized under the "Arogya Vikasa" program with the aim of saving lives by detecting cancers affecting women at an early stage. These camps are specifically designed for rural women vulnerable to cervical and breast cancers. With support from the My Home Group and various donations, specialized buses equipped with advanced medical technology—such as mammogram and screening machines—are deployed to rural areas to conduct examinations. If screening reveals signs of cancer, the Jeeyar Trust and the My Home organization provide financial assistance to support the patients with further treatment and necessary surgeries. By channeling business profits into vital sectors like education and healthcare, this mentor-protégé partnership is transforming thousands of lives. Mindful of the hardships faced during their own early education, they prioritize providing quality schooling to underprivileged students. They run schools for children in rural areas and in the vicinity of their cement factories. Having established educational institutions that meet international standards, they provide free or subsidized education to numerous talented, underprivileged students as part of their Corporate Social Responsibility (CSR) initiatives.

### Free Medical Camps in Villages

Having started his career as a homeopath, he takes a keen interest in the healthcare sector. He regularly organizes free medical camps in the villages surrounding My Home Industries and construction sites. He has adopted several villages in Telangana—including his native village, Kudkilla—and provided essential amenities such as drinking water, roads, and drainage systems. High priority is given to greenery in every gated community developed by My Home. He strives to maintain environmental balance by planting thousands of saplings and implementing water conservation methods around his 'Maha Cement' factories. Dr. Jupally Rameswar Rao stands as an inspiring figure; starting as an ordinary homeopath and building a multi-billion rupee empire, he dedicates a significant portion of his earnings to divine causes and social service.

### JIVA Institute of Medical Sciences

As a homeopath himself, and driven by the goal of providing high-quality medical care to the poor at an affordable cost, he established a massive hospital named the Jiva Institute of Medical Sciences (JIMS Homeopathy Medical Hospital) at Shamshabad (Muchintal) on the outskirts of Hyderabad. This is a 100-bed homeopathy hospital equipped with state-of-the-art medical equipment and laboratory facilities, rivaling any standard corporate allopathic hospital. Impoverished patients visiting the facility receive quality homeopathic medicines and medical tests either free of charge or for a nominal fee. In addition to medical services, the GIMS Homeopathic Medical College and Hospital operates here to provide quality homeopathic education to future generations. Students studying here regularly conduct medical camps in rural areas. A dedicated research wing also operates at the facility, working to find permanent homeopathic solutions for conditions such as chronic diseases, paralysis, and joint pain.

### Rural Service Initiatives

The My Home Group has established free water plants at its own expense in numerous villages across Telangana affected by fluoride and other contamination issues, thereby providing residents with clean drinking water. They assist unemployed youth and women in rural areas by offering free training in tailoring, computer skills, embroidery, and other handicrafts, enabling them to become self-employed. Under Corporate Social Responsibility (CSR) initiatives, the group undertakes projects such as providing benches, constructing toilets, and setting up digital classrooms in government schools that lack basic amenities. When natural calamities like floods or droughts strike, 'My Home' volunteers are at the forefront of providing essential commodities, clothing, and temporary shelter to affected rural communities. Despite the vast expansion of his business empire, Dr. Jupally Rameswar Rao remains deeply connected to his roots and continuously contributes to the upliftment of rural areas.

### An Exemplary and Disciplined Family

The family of Dr. Jupally Rameswar Rao, the head of the 'My Home' Group, is an exemplary and disciplined business family. He not only ensured his four sons received a high-quality education but also entrusted them with responsibilities across key sectors of the 'My Home' Group.

**Dr. Jupally Rameswar Rao:** Founder and Group Chairman of the 'My Home' Group. He oversees business strategies as well as spiritual and social service initiatives.

**Smt. Jupally Sree Kumari:** Dr. Rameswar Rao's wife. She serves as a Director of the 'My Home' Group while also managing family responsibilities.

Dr. Rameswar Rao has four sons. All of them completed their higher education abroad (notably at business schools in London and Manchester) and are currently successfully steering the 'My Home' Group's business empire.

**Jupally Ranjith Rao:** Managing Director of 'My Home' Constructions. He primarily oversees the real estate division. He played a pivotal role in the construction of landmark mega gated community projects in Hyderabad, such as My Home 'Bhuja'.

**Jupally Shyam Rao:** Director, My Home Group (formerly MD of My Home Constructions). He holds an MSc in Accounting and Finance from Manchester Business School, UK. He oversees the organization's financial affairs, strategic expansions, and the launch of new projects.

**Jupally Ramu Rao:** Executive Vice Chairman and Director, My Home Industries (Maha Cement). He holds a degree in Electrical Engineering and an MBA from Manchester Business School. In addition to the cement business, he oversees 'Abja Power' and operations in the power sector. He accompanied Rameswar Rao during a recent meeting with Prime Minister Narendra Modi.

**Jupally Vinod Rao:** Director, My Home Group. He also plays a key role in the management of various businesses within the My Home Group and serves on the Board of Directors.

Prioritizing equality within the family, Rameswar Rao has also involved his daughters-in-law in business operations.

**Bhargavi (Wife of Ranjith Rao):** Serves as Director of My Home Consultancy.

**Rajitha (Wife of Ramu Rao):** Oversees the Human Resources (HR) department of the My Home Group.

**Meghana (Vinod Rao's wife):** Serves as the Head of the organization's Marketing and Corporate Communications department.

**Aishwarya (Shyam Rao's wife):** She is planning to enter the business sector after completing her higher education.

In this manner, all the family members of Jupally Rameswar Rao are collectively managing the My Home Group businesses in an organized, corporate style.



22nd ANNIVERSARY

# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

శనివారం 05-09-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 145 రూ॥ 6.00











చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


# జనగామ ప్రజల ప్రాణదాత పల్లా




## జనగామ నియోజకవర్గ ప్రజలు పల్లాను దేవుడిలా కొలుస్తున్నారు


### పార్టీలకు అతీతంగా వైద్యం అందిస్తున్నారు

- జనగామ నియోజకవర్గ ప్రజలైతే చాలు.. సిబ్బంది ఎదురు వచ్చి మరి డాక్టర్‌ల వద్దకు తీసుకెళ్తారు.







- వైద్యం పూర్తయిన తర్వాత మందులు కూడా ఉచితంగా అందించి పంపిస్తున్నారు.
- నియోజకవర్గ ప్రజలకు ఉచిత వైద్య సేవ.
- జనగామ నియోజకవర్గం నుంచి ఎవరు నీలిమ ఆసుపత్రి కి వెళ్లినా తక్షణ వైద్యం.
- ఖరీదైన వైద్యం కూడా ఉచితం.
- ఆధార్ కార్డు చూపిస్తే చాలు రూపాయి కూడా ఖర్చు వుండదు.
- నియోజకవర్గం నుంచి నిత్యం కనీసం 500 మంది వైద్యం కోసం వెళ్తారు.
- చేరియాల పరిసర ప్రాంతాల ప్రజల కోసం ప్రత్యేకంగా ఆర్ టి సి బస్సు వేయించారు.
- బచ్చన్నపేట నుంచి నిత్యం వెళ్లే బస్సులలో నీలిమ ఆసుపత్రి కి వెళ్తుంటారు.
- నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో నీలిమ లో వైద్యం చేయించుకున్న వాళ్ళు పదుల సంఖ్యలో ఉంటారు.
- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గ్రామాలకు వస్తుంటే ఎదురు వెళ్లి స్వాగతం పలుకుతుంటారు.
- నీలిమ ఆసుపత్రి లో వైద్యం చేయించుకున్నామని కృతజ్ఞతలు తెలియజేస్తుంటారు.

## ఖరీదైన వైద్యం కూడా అందిస్తూ నియోజకవర్గ ప్రజల ఆరోగ్యాలు కాపాడుతున్నారు.

హైదరాబాద్, నేటిధాత్రి:


రాజకీయాలు అందరూ చేస్తారు. కాని ప్రజా సేవ కొంత మంది నాయకులే చేస్తారు. అందులోనూ ప్రజల ప్రాణాలను కాపడే సేవ చాలా తక్కువ మంది నాయకులు మాత్రమేచేస్తారు. రాజకీయాల్లో నాయకులు రకరకాల సేవులు చేస్తుంటారు. కాని వైద్యసాయం అందించే నాయకులు ప్రజలకు జీవిత కాలం గుర్తిండిపోతారు. ఆకలి తీర్చితే ఆ రోజుకు వరకు గుర్తుంటుంది. ఆర్థిక సాయం చేస్తే కొంత కాలం గుర్తుంటుంది. వైద్య సాయం చేస్తే జీవితాంతం గుర్తుంటుంది. తమ ప్రాణాలు నిలిచాయంటే ఫలానా నాయకుడి పుణ్యమే అని ప్రతి క్షణం గుర్తుకు వస్తుంది. అలా తన నియోజకవర్గ ప్రజలకు ప్రాణాదాతగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి నిలుస్తున్నారు. జనగామ నియోజకవర్గ ప్రజలు ఎవరైనా సరే ఆధార్‌కార్డు వుంటే చాలు. ఘట్‌కేసర్ సమీపంలో వున్న పల్లా రాజేశ్వరరెడ్డికి చెందిన నీలిమ మెడికల్ కాలేజీకి అనుబంధ ఆసుపత్రిలో ఉచిత వైద్యం అందిస్తున్నారు. తన నియోజకవర్గం నుంచి నిత్యం కనీసం 500 మంది ప్రజలు రకకాల వైద్యం కోసం నీలిమ ఆసుపత్రికి వెళ్తుంటారు. జనగామ నుంచి ట్రైన్‌లు, బస్సులు, బచ్చన్న పేట మండల కేంద్రం నుంచి వెళ్లే బస్సుల్లో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు నీలిమా ఆసుపత్రికి చేరుకుంటారు. తాము వైద్యం చేయించుకోవాలంటే నీలిమా ఆసుపత్రికి చేరుకునేందుకు నేరుగా బస్సు సౌకర్యం లేని చేర్యాల ప్రజలు ఎమ్మెల్యే పల్లా దృష్టికి తీసుకొచ్చారు. దాంతో ఆర్టీసితో మాట్లాడి చేర్యాల మండల కేంద్రం నుంచి ఉప్పల్‌కు ప్రత్యేకంగా ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించిన నాయకుడు పల్లా రాజేశ్వరరెడ్డి. సహజంగా పల్లె ప్రజలకు విష జ్వరాలు ఎక్కువగా సోకుతుంటాయి. వాటికి వైద్యం చేయించుకోవాంటే ప్రైవేటు ఆసుపత్రులు వేల రూపాయలు వసూలు చేస్తారు. టెస్టుల పేరుతో కూడా వేలు రూపాయలు ఖర్చు చేయాల్సి వుంటుంది. అదే పల్లా రాజేశ్వరరెడ్డికి చెందిన నీలిమ ఆసుపత్రికి వెళ్తే చాలు టెస్టులతో పాటు పూర్తి వైద్యం అందించి పంపిస్తారు. సహజంగా ఏ ఆసుపత్రిలో పేదలు చేరాలన్నా ఆరోగ్య శ్రీ కార్డు వుండాలి. కాని జనగామ నియోకవర్గ ప్రజలకు ఆరోగ్య శ్రీ కార్డు అవసరం లేదు. కేవలం ఆధార్ కార్డు వుంటే చాలు ఖరీదైన వైద్యం కూడా అందిస్తున్నారు. అలాగే పల్లెల్లో రైతులకు పొలం పనుల్లో ఎదురయ్యే సమస్యలు అనేకం వుంటాయి. కాళ్లకు చేతులకు దెబ్బలు తగులుతుంటాయి. ఎండల్లో పని చేస్తే కొన్నిరకాల సమస్యలు వస్తాయి. పైగా ప్రమాదాల మారి పడుతుంటారు. వాళ్లంతా నేరుగా నీలిమా ఆసపత్రికి చేరుకుంటారు. ఉచిత వైద్యం పొందుతుంటారు. ఇలా జనగామ నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి కనీసం ఇప్పటి వరకు వైద్యం అందుకున్నవారు వందల సంఖ్యలో వుంటారు. నీలిమ ఆసుపత్రిలో వైద్యం చేయించుకోని జనగామ నియోకవర్గ పల్లె ఒక్కటి కూడా వుండదు. అలా ప్రతి గ్రామం నుంచి మేలైన, మెరుగైన రూపాయి ఖర్చు లేకండా ఉచిత వైద్యం పొంది ఆరోగ్యం బాగు చేసుకున్న వాళ్లు వేలల్లో వున్నారు. ఆ ఆసుపత్రిలో అందుబాటులో లేని వైద్యాలకు కూడా నీలిమా ఆసుపత్రి నుంచి ఇదత ఆసుపత్రులకు పంపించి మరీ వైద్యం అందిస్తున్నారు. ఇది చాలా మందికి తెలియని విషయం. ముఖ్యంగా కాన్సర్ కు సంబంధించిన వైద్యం నీలిమలో అందుబాటులోలేదు. కాని అక్కడి నుంచి నేరుగా బసవతారం ఆసుపత్రికి పంపించి వైద్యం అందేలా కృషి చేస్తున్నారు. బసవతారకం ఆసుపత్రిలో ఎమ్యెల్యే పల్లా రాజేశ్వరెడ్డికి చెందిన బంధువులు వైద్యులుగా వున్నారు. నీలిమ ఆసుపత్రి నుంచి జనగామ ప్రజలను నీలిమ నుంచి నేరుగా బసవతారకం ఆసుపత్రికి పంపించి వైద్యం అందిస్తున్నారు. ప్రత్యేక శ్రద్ద తీసుకుంటున్నారు. సహజంగా ఏదైనా ఆసుపత్రిలో కొన్ని వైద్య సేవలు అందుబాటలో లేకుంటే ఇతర ప్రైవేటు ఆసుపత్రులకు పంపిస్తారు. చేతులు దులుపుకుంటారు. కాని జనగామ నియోకవర్గ ప్రజలు అయితే చాలు నీలిమ ఆసుపత్రిలో వైద్యం అందుబాటలో లేకుంటే ప్రత్యేక చొరవ తీసుకొని ఇతర ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం అందేలా శ్రద్ద తీసుకోవడం అంటే సామాన్యమైన విషయం కాదు. అలా తన ప్రజలకు ఎల్ల వేళలా ఉచిత వైద్యం అందిస్తుంటారు. అందుకు పల్లా రాజేశ్వరరెడ్డిని తన నియోజకవర్గ ప్రజలు దేవుడిగా కొలుస్తున్నారు. పార్టీలకు అతీతంగా ఆయనను అభిమానిస్తుంటారు. ఎంతో మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కూడా వైద్యం కోసం నీలిమ ఆసుపత్రికి వెళ్తుంటారు. వైద్యం చేయించుకొని ఎమ్మెల్యే రాజేశ్వరరెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తుంటారు. అంతే కాదు నీలిమ ఆసుపత్రికి వైద్యం కోసం వెళ్లడానికి ఎవరి పైరవీ అవసరం లేదు. ఎవరితో ఫోన్ చేయించాల్సిన అవసరం లేదు. ఆఖరుకు ఎమ్మెల్యే పల్లా ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. కేవలం ఆదార్‌కార్డు చేతిలో వుంటే చాలు. రోజుల తరబడి ఐసియూ సేవలు కూడా అందించి ప్రాణాలు కాపాడుతున్న గొప్ప ప్రజా సేవకుడు పల్లా రాజేశ్వరరెడ్డి అని చెప్పక తప్పదు. ఒక్క జనగామ నియోజకవర్గం నుంచే నిత్యం 500లకు పైగా ప్రజలు వైద్యం కోసం వెళ్లి వస్తుంటారు. కాళ్లు విరిగిన, చేతులు విరిగిన వాళ్లు, విషజ్వరాలతో ప్రాణాల మీదకు వచ్చిన వారి ప్రాణాలు కాపాడి ఆరోగ్యంగా ఇంటికి పంపిస్తున్నారు. దాంతో ఎమ్మెల్యే పల్లారాజేశ్వరరెడ్డి ప్రాణదాత అని కొనియడుతున్నారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి పల్లెల్లోకి వెళ్లే ప్రజలు బ్రహ్మరథం పడుతుంటారు. ఆయన తమ గ్రామానికి వస్తున్నారంటే చాలు ప్రజలు ఆయనకు ఎదురెల్లి మరీ స్వాగతం పలుకుతుంటారు. వాళ్లు పొందిన వైద్య విశేషాలను పల్లాకు గుర్తు చేస్తుంటారు. కృతజ్ఞతలు తెలియజేస్తుంటారు. ఇదిలా వుంటే నెలలో ఎక్కువ శాతం ఆయన నియోజకవర్గంలోనే వుంటారు. ప్రతి నిత్యం ఏదో ఒక గ్రామానికి వెళ్తుంటారు. పల్లెల్లో ప్రజలు పరిస్థితులను తెలుసుకుంటుంటారు. పల్లెల్లో ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైనా సరే అక్కడికి వాలిపోతుంటారు. ఏ గ్రామంలోఎవరు చనిపోయినా ఆ కుటుంబాలను పరామర్శిస్తారు. వారికి ఆర్థిక సాయం అందజేస్తుంటారు. పెళ్లిపేరంటాలు ఏది జరిగిన సరే ఆహ్వానిస్తే తప్పకుండా హాజరౌతుంటారు. మెరిట్ విద్యార్థులను ప్రోత్సహిస్తుంటారు. వారికి నగదు బహుమతులు అందిస్తుంటూరు. క్రీడల పట్ల ఆసక్తి వున్న యువతను ప్రోత్సహిస్తుంటారు. నియోజకవర్గంలో టోర్నమెంట్లు నిర్వహిస్తుంటారు. ముఖ్యంగా కేసిఆర్ టోర్నమెంట్ల నిర్వహిస్తుంటారు. ఇలా ప్రజల నాయకుడిగా నియోజకవర్గ ప్రజలకు బంధువయ్యారు. ప్రతి ఇంటికి కుటుంబ సభ్యుడయ్యారు. తనను కలిసేందుకు వచ్చేప్రజల కోసం ప్రత్యేకంగా సమయం కేటాయిస్తారు. జనగామను బిఆర్‌ఎస్ పార్టీకి కంచుకోటను చేశారు. ఇటీవల జరిగిన పంచాయితీ ఎన్నికల్లో మెజార్టీ సర్పంచ్‌లు గెలిపించుకొన్నారు. స్వయంగా ఎమ్మెల్యే గ్రామ, గ్రామం తిరిగి మరీ ప్రచారం సాగించారు. ఒక రకంగా జనగామ నియోజకవర్గాన్ని మొత్తం క్లీన్‌స్వీప్‌చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో జనగామలో మెజార్టీ కౌన్సిలర్లను గెలిపించుకున్నారు. అధికార పార్టీ కాంగ్రెస్ అడిన నాటకంలో లాటరీ పద్దతిలో జనగామ చైర్మన్‌స్థానం వదలుకున్నారు. లేకుంటే జనగామ మున్సిపాలిటీపై ఈ సారి కూడా బిఆర్‌ఎస్ జెండా ఎగిరేది. చేర్యాల మున్సిపాలిటీని బిఆర్‌ఎస్ కౌవసం చేసుకున్నది. ఇలా ప్రతి ఎన్నికలోనూ పార్టీని గెలిపిస్తూ వస్తున్నారు. అటు పార్టీకి,ఇటు ప్రజలకు సేవ చేస్తే ప్రజా సేవకుడిగా, ప్రజా ప్రతినిధిగా పల్లా ప్రజల మనసులో స్థానం సంపాదించుకున్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే పల్లా రాజేశ్వరెడ్డికి ఎవరు ఎదురు నిలబడినా కనీసం డిపాజిట్ కూడా దక్కకపోవచ్చు. సిద్దిపేట నియోజకవర్గంలో హరీష్‌రావు ఎంతపేరు సంపాదించుకున్నారో, జనగామలో పల్లా రాజేశ్వరరెడ్డి అతి తక్కువ కాలంలో అంత పేరు సంపాదించుకున్నారు. పల్లాకు జనం బ్రహ్మ రథం పడుతున్నారు. ప్రజల ప్రాణదాతగా కొలుస్తున్నారు.



22ND ANNIVERSARY

# నేటిధాత్రి

తెలుగు వార్తా పత్రిక



శనివారం 05-09-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 145 రూ॥ 6.00


# వెయ్యి రోజుల కాంగ్రెస్ పై గులాబీ గర్జన!



## రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పోరుబాట.. మూడో రోజు మరింత ఉధృతం




- భూములు.. మహిళల హామీలు.. పింఛన్లు.. రైతు సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీత
- కాగజ్‌నగర్ నుంచి దేవరకద్ర వరకు నిరసనల హోరు
- హరీశ్, ఎర్రబెల్లి, శ్రీనివాస్‌గౌడ్, ఆర్ఎస్‌పీ ఆధ్వర్యంలో ఆందోళనలు
- బీఆర్ఎస్ శ్రేణుల పోరాటాన్ని అభినందించిన కేటీఆర్



కాగజ్‌నగర్‌లో : 42,867 ఎకరాలు 22ఏలో బందీ అని హరీశ్‌రావు ఆరోపణ



దేవరుప్పుల, రాయపర్తి, తొర్రూరులో మహిళలతో వంటావార్పు.. కాంగ్రెస్‌పై ఎర్రబెల్లి ధ్వజం



భూత్పూర్‌లో : 420 అడుగుల బ్యానర్‌తో భారీ ర్యాలీ



దేవరకద్రలో: బీఆర్ఎస్ నిరసనల్లో ఉద్రిక్తత కేటీఆర్ అభినందనలు



ఆర్ఎస్‌పీ ఆరోపణ -22ఏ టోల్‌ఫ్రీ వివరాలతో బ్రోకర్ల దందా జరుగుతోందని విమర్శ

హైదరాబాద్, నేటిధాత్రి:

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయలేదంటూ బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన పోరుబాట మూడో రోజు మరింత ఉధృతమైంది. రైతులు, మహిళలు, వృద్ధులు, యువత, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రధాన అస్త్రాలుగా చేసుకుని గులాబీ పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ కాగజ్‌నగర్ నుంచి మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర వరకు, జనగామ, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల్లో నిరసన కార్యక్రమాలు హోరెత్తాయి. 22ఏ నిషేధిత జాబితా, మహిళలకు ఇచ్చిన హామీలు, పెన్షన్ల పెంపు, కల్యాణలక్ష్మి, రైతుల సమస్యలు, ఆరు గ్యారెంటీల అమలు వంటి అంశాలపై బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వాన్ని నిలదీశారు.

### 22ఏపై హరీశ్‌రావు గర్జన

సిర్పూర్ కాగజ్‌నగర్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ నిరసన కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్‌రావు పాల్గొన్నారు. ఒక్క నియోజకవర్గంలోనే 42,867 ఎకరాల రైతుల భూములను 22ఏ నిషేధిత జాబితాలో పెట్టారని ఆరోపించారు. భూములు నిషేధిత జాబితాలో చేరడంతో రైతులకు బ్యాంకు రుణాలు రావడం లేదని, భూముల అమ్మకాలు, రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయని, కుటుంబాల్లో పెళ్లిళ్లు కూడా ఆగిపోతున్నాయని పేర్కొన్నారు. నిసూర్యుడి చుట్టూ భూమి తిరిగితే.. కాంగ్రెస్ పాలనలో భూముల చుట్టూ రేవంత్‌రెడ్డి తిరుగుతున్నాడు" అంటూ హరీశ్‌రావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి ఇంటికి ఒక న్యాయం, పేద రైతుల భూములకు మరో న్యాయమా అంటూ ప్రశ్నించారు. రైతుల భూములను వెంటనే 22ఏ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

### టోల్‌ఫ్రీ పేరుతో బ్రోకర్ల దందా?

అదే కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపై తీవ్ర ఆరోపణలు చేశారు. 22ఏ సమస్యపై టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, బాధితుల వివరాలు బ్రోకర్లకు చేరుతున్నాయంటూ ఆరోపించారు. టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసిన బాధితులకు కొద్ది రోజుల తర్వాత మధ్యవర్తులు ఫోన్ చేసి భూమిలో వాటా ఇస్తే సమస్య పరిష్కరిస్తామని చెబుతున్నారంటూ మండిపడ్డారు. భూభారతి వ్యవస్థపై కూడా ఆయన ప్రశ్నలు లేవనెత్తారు.

### మహిళలతో వంటావార్పు

జనగామ జిల్లా దేవరుప్పుల, వరంగల్ జిల్లా రాయపర్తి, మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రాల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆధ్వర్యంలో మహిళలు భారీ వంటావార్పు కార్యక్రమాలు నిర్వహించారు.

ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషా దయాకర్‌రావుతో కలిసి బీఆర్ఎస్ మహిళా నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. మహిళలకు నెలకు రూ.2,500, వృద్ధులకు రూ.4 వేల పింఛన్, వికలాంగులకు రూ.6 వేల పింఛన్, స్కూటీలు, ల్యాప్‌టాప్‌లు వంటి హామీలు ఏమయ్యాయని ఎర్రబెల్లి ప్రశ్నించారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్, కేసీఆర్ కిట్ వంటి పథకాలపై కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### దేవరకద్రలో ఉద్రిక్తత

మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నిరసన కార్యక్రమాలు నిర్వహించింది. చిన్నచింతకుంటలో జరిగిన ఆందోళనను అడ్డుకునే ప్రయత్నం చేయడంతో రాజకీయ ఉద్రిక్తత చోటుచేసుకుంది.

ఈ ఘటనలో కాంగ్రెస్ కార్యకర్తలకు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి దీటుగా సమాధానం ఇచ్చారు. బీఆర్ఎస్ కార్యకర్తలు నిరసన కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. దేవరకద్ర నియోజకవర్గంలో బీఆర్ఎస్ శ్రేణులు ప్రజల తరపున పోరాడుతున్న తీరును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందించారు. ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి ఫోన్ చేసి పోరాటాన్ని కొనసాగించాలని సూచించారు.

### 420 అడుగుల బ్యానర్‌తో నిరసన

భూత్పూర్‌లో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీలో మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఆరు గ్యారెంటీలు, 13 డిక్లరేషన్లను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ఈ సందర్భంగా 420 అడుగుల భారీ బ్యానర్‌ను ప్రదర్శించారు. రైతులు, మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, నిరుద్యోగులు సహా అన్ని వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు.

### రాష్ట్రవ్యాప్తంగా ఒకే నినాదం

### హామీలు అమలు చేయాలి.. ప్రజలకు న్యాయం చేయాలి!

వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. రైతుల భూముల నుంచి మహిళల సంక్షేమం వరకు, పెన్షన్ల నుంచి యువత ఉపాధి వరకు ప్రతి అంశంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సమస్యలపై తమ పోరాటం మరింత ఉధృతం చేస్తామని, రాబోయే రోజుల్లో ప్రభుత్వాన్ని అన్ని వేదికలపై నిలదీస్తామని బీఆర్ఎస్ నాయకత్వం స్పష్టం చేసింది.



# నిర్మాణాల నాణ్యతపై రాజీ వద్దు

- నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలి
- కొడంగల్‌లో అభివృద్ధి పనులను పరిశీలించిన సీఎం రేవంత్‌రెడ్డి

కొడంగల్, నేటిధాత్రి:

నిర్మాణ పనుల నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడొద్దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. నిర్ణీత గడువులోగా భవన నిర్మాణాలను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు.

కొడంగల్ నియోజకవర్గంలో శుక్రవారం పర్యటించిన సీఎం రేవంత్‌రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మద్దూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో పాటు నిర్మాణంలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పనులను పరిశీలించారు. అనంతరం దౌల్తాబాద్ మండలం గోకఫసల్వాద్‌లో నిర్మాణంలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల భవన పనులను పరిశీలించారు.

పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్న సీఎం, నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. నిర్మాణాల్లో ఎక్కడా నిర్లక్ష్యానికి తావివ్వకుండా పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు.

దౌల్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పనులను కూడా పరిశీలించనున్న సీఎం, హకీంపేట ఎడ్యుకేషన్ హబ్ అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించనున్నారు. అనంతరం కొడంగల్ నియోజకవర్గంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు.

రోడ్డు మార్గాన కొడంగల్ చేరుకున్న సీఎం రేవంత్‌రెడ్డి అక్కడే బస చేయనున్నారు. శనివారం కూడా కొడంగల్‌లోనే పలు అభివృద్ధి పనులపై సమగ్ర సమీక్ష నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

# కొండా సురేఖ మాటతీరు మార్చుకోవాలి

- క్రమశిక్షణ చర్యల్లో భాగంగానే బర్తరఫ్
- పార్టీ లైన్ దాటితే ఎవరిపైనా చర్యలు తప్పవు: టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్



హైదరాబాద్, నేటిధాత్రి:

మంత్రి పదవి నుంచి కొండా సురేఖను తొలగించడం బాధాకరమేనని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు. అయితే పార్టీ క్రమశిక్షణను ఎవరూ అతిక్రమించరాదని, పార్టీ లైన్ దాటిన వారిపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

కొండా సురేఖ బర్తరఫ్ అంశంపై శుక్రవారం మీడియాతో మాట్లాడిన ఆయన, సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలను మంత్రి ఖండించి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. ఆ వ్యాఖ్యలను సురేఖ ఖండించకపోవడాన్ని ఏఐసీసీ తీవ్రంగా పరిగణించిందని తెలిపారు.


క్రమశిక్షణ కమిటీ సమర్పించిన నివేదిక ఆధారంగానే పార్టీ అధిష్ఠానం చర్యలు తీసుకుందని మహేశ్ గౌడ్ వెల్లడించారు. పార్టీలో తమ అభిప్రాయాలను చెప్పేందుకు అనేక వేదికలు ఉన్నాయని, బహిరంగ వ్యాఖ్యల విషయంలో నాయకులు సంయమనం పాటించాలని సూచించారు.

కొండా సురేఖ తన మాటతీరును మార్చుకోవాలని హితవు పలికిన ఆయన, పార్టీ నియమ నిబంధనలు అందరికీ సమానమేనని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఎవరినీ బ్లాక్‌మెయిల్ చేయాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు.

భవిష్యత్తులోనూ బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీ పెద్దపీట వేస్తాయని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు.

# సన్నబియ్యం అమ్మితే రేషన్ కార్డు తొలగిస్తాం

- పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు.. పార్టీతో సంబంధం లేదు
- పోడు భూముల సమస్య పరిష్కారానికి హామీ : మంత్రి తుమ్మల



ఖమ్మం, నేటిధాత్రి:

ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సన్నబియ్యాన్ని విక్రయిస్తే రేషన్ కార్డులను తొలగిస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరించారు. గుడిసెల్లో నివసించే ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందులో పార్టీతో సంబంధం లేదని స్పష్టం చేశారు.

రఘునాథపాలెం మండలం పుటాని తండాలో శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోడు భూముల సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వ్యవసాయంపైనే ఆధారపడిన కుటుంబాలకు అండగా ఉంటామన్నారు.

ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని, రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలని సూచించారు. పామాయిల్ సాగుకు ప్రభుత్వం ఉచితంగా అవసరమైన సహకారం అందిస్తుందని తెలిపారు. ఆర్‌వీఎఫ్‌ఆర్ పట్టాలు ఉన్న వారికి బోర్ల అనుమతులు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు.

రఘునాథపాలెం మండలంలో రూ.75 కోట్లతో 200 డొంక రోడ్లు నిర్మిస్తామని, త్వరలో స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ పాఠశాలను కూడా ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు.


# పాలన కంటే ఢిల్లీ చక్కర్లే ఎక్కువ!

- 1000 రోజుల కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ వంటావార్పు పోరు
- 420 హామీలు.. 6 గ్యారంటీలు ఏమయ్యాయి?
- మహిళలు, విద్యార్థులు, రైతులు తీవ్ర నిరాశలో ఉన్నారు
- వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ ఘన విజయం ఖాయం : ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

ఇల్లందు/కొత్తగూడెం, నేటిధాత్రి:

రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన పూర్తిగా కుంటుపడిపోయిందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు పాలనపై దృష్టి పెట్టకుండా పదేపదే ఢిల్లీ చక్కర్లు కొట్టడానికే పరిమితమయ్యారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్నట్లుగానే అనిపించడం లేదని, ప్రతి చిన్న విషయానికీ ఢిల్లీ పెద్దల వైపు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనా వైఫల్యాలను ఎండగడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన వంటావార్పు కార్యక్రమాల్లో భారీగా ప్రజలు పాల్గొన్నారు.

ఇల్లందులో మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొత్తగూడెం కలెక్టరేట్ ధర్నాచౌక్ వద్ద మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన వంటావార్పులో సుమారు నాలుగు వేల మంది పాల్గొన్నారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో 420 హామీలు, ఆరు గ్యారంటీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, కానీ వాటిలో ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని రవిచంద్ర ఆరోపించారు. ప్రతి మహిళకు నెలకు రూ.2,500, పింఛన్ల పెంపు, యువతులకు స్కూటీలు, తులం బంగారం వంటి హామీలు అమలుకు నోచుకోలేదన్నారు.




కేసీఆర్ పాలనలో మహిళలు, విద్యార్థులు, రైతులు, వృద్ధులు సహా అన్ని వర్గాల ప్రజలు సంక్షేమ ఫలాలు పొందారని పేర్కొన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్, కేసీఆర్ కిట్ వంటి పథకాలు పేద కుటుంబాలకు అండగా నిలిచాయని గుర్తు చేశారు. ప్రస్తుతం విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల కాక కాలేజీ యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, విదేశీ విద్యా స్కాలర్‌షిప్‌లు నిలిచిపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళల సంక్షేమం పూర్తిగా విస్మరించబడిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టకుండా రాజకీయ వ్యవహారాలకే పరిమితమైందని మండిపడ్డారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదాలో నిధులు, అభివృద్ధి తీసుకురావడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.

తెలంగాణ ఉద్యమ సమయంలో వంటావార్పు ద్వారా ప్రజలను ఏకం చేసినట్లుగానే, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలను చైతన్యపరిచేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించి, కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

వంటావార్పు కార్యక్రమాల్లో మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో కలెక్టరేట్ పరిసరాలు హోరెత్తగా, గులాబీ శ్రేణులతో ప్రాంతమంతా సందడిగా మారింది. నాయకులు, కార్యకర్తలు, ప్రజలు కలిసి నేలపై కూర్చొని భోజనం చేశారు.

# ఆరోగ్యం కోసం స్త్రీలు ఈ 4 పనులు తప్పక చేయాలి

## నెలరోజుల్లోనే తేడా కనిపిస్తుంది!



**డెస్క్,నేటిధాత్రి:**
మహిళలు ఉదయం లేచిన నుంచి రాత్రి పడుకొనే వరకు ఇంటాబయట పనులతో ఫుల్ బిజీగా ఉంటారు. నిమిషం తీరిక లేకుండా పనుల్లో నిమగ్నమైపోతారు. అయితే గృహ బాధ్యతల కారణంగా మహిళలు తరచుగా తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తారు. కానీ ఏ వయస్సులోనైనా, వారి జీవనశైలిని కొద్దిగా మార్చడం ద్వారా, వారు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు, వ్యాధులను నివారించవచ్చు వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తుంది. కాబట్టి మహిళలు గుర్తుంచుకోవడం ద్వారా తమ ఆరోగ్యాన్ని ఆరోగ్యంగా ఉంచుకోగల ప్రాథమిక విషయాల గురించి ఇక్కడ తెలుసుకుందాం.

శారీరక శ్రమ: క్రమం తప్పకుండా వ్యాయామం చేసే స్త్రీలకు మెరుగైన రక్తపోటు కొలెస్ట్రాల్ స్థాయిలు ఉంటాయి. గుండె జబ్బులు, మధుమేహం , బీపీ వంటి వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది. మహిళలు మెనోపాజ్‌కు చేరుకోవడం , శారీరకంగా చురుకుగా ఉండటం వలన, వారు అనేక సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. కాబట్టి ప్రతి స్త్రీ వారానికి 4-5 రోజులు 30-60 నిమిషాల పాటు వ్యాయామం చేయాలి.

### చక్కగా నిద్రపోండి:

ఆధునిక జీవనశైలి కారణంగా చాలా మంది మహిళలకు రాత్రిపూట నిద్రపోవడం కష్టంగా మారుతోంది. అయితే మీ ఇతర బాధ్యతల మాదిరిగానే నిద్రకు కూడా ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. విశ్రాంతి తీసుకోవడానికి తగినంత నిద్ర పొందడం వలన మీరు ఆరోగ్యంగా ఉండటానికి , మీ శరీరాన్ని శక్తివంతంగా ఉంచడంలో సహాయపడుతుంది.

శారీరక పరీక్ష : ఏటా మీ ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలని నిర్ధారించుకోండి, ఇది మీకు ఏదైనా తీవ్రమైన అనారోగ్యం వచ్చే ప్రమాదం నుంచి వెంటనే బయటపడేలా చేస్తుంది. అటువంటి పరిస్థితిలో, వైద్యులు అధిక రక్తపోటు , అధిక స్థాయి అనారోగ్య కొలెస్ట్రాల్ వంటి ప్రాథమిక విషయాలను తనిఖీ చేస్తారు.

### ఆహారంపై శ్రద్ధ వహించండి:

మీరు తినే దానిపై శ్రద్ధ వహించండి. ఆరోగ్యకరమైన ఆహారం అంటే రుచి లేని ఆహారం కాదు. బదులుగా, ఇది ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు , కార్బోహైడ్రేట్లతో కూడిన భోజనం తినాలి . మీరు దీనికి రకరకాల కూరగాయలు , పండ్లను జోడించవచ్చు.

# చలికాలంలో జలుబు, దగ్గు వేధిస్తోందా?

- "ఉసిరి టీ" తాగితే మంచిదట! - పైగా ఈ ప్రయోజనాలు కూడా! ఆయుర్వేదంలో ఉసిరి వినియోగం అధికం
- ఇండియన్ గూస్ బెర్రీతో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు



**హైదరబాద్,నేటిధాత్రి:**
చలికాలంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంటుంది. ఈ సీజన్‌లో శరీరం నిస్తేజంగా మారడమే కాదు.. వ్యాధి నిరోధకశక్తి తగ్గుతుంది. వైరస్‌లు, బ్యాక్టీరియాలు వేగంగా శరీరంలోకి చేరి.. జలుబు, దగ్గు, జ్వరాలు ఇబ్బందిపెడుతుంటాయి. ఇలాంటి సమయంలో ఇమ్యూనిటీ పెంచే ఆహారాలు తీసుకోవాలి. తద్వారా ఎలాంటి రోగాలతో అయినా పోరాడే సామర్థ్యం లభిస్తుంది. అలా ఇమ్యూనిటీ అందించే ఫుడ్స్?లో ఉసిరితో తయారయ్యే టీ కూడా ఒకటి. మరి దీని వల్ల కలిగే ప్రయోజనాలు, ఎలా తయారు చేసుకోవాలో ఈ స్టోరీలో తెలుసుకుందాం..

### ఉసిరి టీ ఆరోగ్య ప్రయోజనాలు:

రోగ నిరోధక శక్తిని పెంచుతుంది: ఉసిరిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని బలపరుస్తుందని.. ఫలితంగా శరీరం బాక్టీరియా, వైరస్‌లతో సమర్థవంతంగా పోరాడగలుగుతుందని ప్రముఖ న్యూట్రిషనిస్ట్ శుభాంగి తమ్మళ్వార్ అంటున్నారు. ఇందులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు జలుబు వల్ల కలిగే గొంతు నొప్పి, వాపు వంటి లక్షణాలను తగ్గిస్తాయని అంటున్నారు.

జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది : ఉసిరి తీసుకోవడం వల్ల జీర్ణక్రియ ఆరోగ్యం మెరుగుపడుతుందంటున్నారు. ముఖ్యంగా మలబద్ధకాన్ని నివారిస్తుందని చెబుతున్నారు. అంతేకాదు.. ఉసిరి.. జీర్ణ రసాల స్రావాన్నీ ప్రేరేపించి పోషకాల శోషణను మెరుగుపరుస్తుందని.. ఫలితంగా అజీర్ణం, ఉబ్బరం వంటి సమస్యలు తగ్గిపోతాయంటున్నారు.

కళ్ల ఆరోగ్యానికి మంచిది: ఉసిరి కళ్ల ఆరోగ్యానికి చాలా మంచిదని అంటున్నారు. ఇది కంటి చూపును మెరుగుపరుస్తుందని, గ్లాకోమా వంటి కంటి సమస్యలను నివారిస్తుందని అంటున్నారు. అలాగే ఉసిరిలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కంటి వాపును తగ్గించి.. కంటి ఎరుపు, దురద వంటి సమస్యలను తగ్గిస్తుందని చెబుతున్నారు.

రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: ఉసిరిలో యాంటీ-డయాబెటిక్ లక్షణాలు అధిక పరిమాణంలో ఉంటాయని.. రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయులు తగ్గుతాయని అంటున్నారు. 2020లో జర్నల్? ఆఫ్ ఆయుర్వేద అండ్ ఇంటిగ్రేటివ్ మెడిసిన్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం.. ఆమ్లా సారం గ్లూకోజ్ స్థాయిలను తగ్గిస్తుందని, ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుందని కనుగొన్నారు.

కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది: ఉసిరిలోని యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ పెరిగేలా చేస్తుందని అంటున్నారు. తద్వారా గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని తగ్గుతుందని అంటున్నారు.

ఫ్రీ రాడికల్స్ నష్టం తగ్గుతుంది : ఉసిరిలోని విటమిన్ సి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుందని నిపుణులు అంటున్నారు. అలాగే ఈ పండులో పాలీఫెనాల్స్, టానిన్, ఫ్లేవనాయిడ్లు ఉంటాయని.. ఇవన్నీ శరీరాన్ని ఆక్సిడేటివ్ స్ట్రెస్, ఫ్రీ రాడికల్ డ్యామేజ్ నుంచి రక్షించడంలో చాలా బాగా సహాయపడతాయంటున్నారు.

జుట్టు, చర్మ ఆరోగ్యానికి మేలు : ఉసిరిలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు జుట్టు, చర్మ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయంటున్నారు నిపుణులు. ముఖ్యంగా వెంట్రుకల కుదుళ్లు బలంగా మారి జుట్టు రాలడాన్ని తగ్గిస్తుందంటున్నారు. అలాగే, ఉసిరి యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు స్కిన్ ఇరిటేషన్, మొటిమలను తగ్గిస్తాయని.. వృద్ధాప్య ఛాయలను దూరం చేస్తాయంటున్నారు.

క్యాన్సర్?ను నిరోధించడం: ఉసిరిలోని యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు కొన్ని రకాల క్యాన్సర్లను నిరోధించడంలో సహాయపడతాయని అంటున్నారు. ఇదే విషయాన్ని %చీ×ఎ% సభ్యుల బృందం కూడా స్పష్టం చేసింది.(రిపోర్ట్ కోసం ఇక్కడ క్లిక్?చేయండి).

ఉసిరి టీ ఎలా తయారు చేయాలంటే: గిన్నెలోకి ఓ గ్లాస్ నీళ్లు పోసి చెంచా ఎండబెట్టిన ఉసిరి పొడి, కొద్దిగా అల్లం తరుగు, రెండు తులసి ఆకులు, చిటికెడు వేయించిన జీలకర్రపొడిని వేసి బాగా మరగబెట్టాలి. గోరువెచ్చగా ఉన్నప్పుడు తేనె, నిమ్మరసం చేర్చి తాగితే సరి. లేదంటే తాజా ఉసిరికాయను తురిమి మిక్సీలో పేస్టులా చేసుకోవాలి. దాన్ని నీళ్లలో మరిగించి కూడా టీ రూపంలో తీసుకోవచ్చు.

NOTE : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ, వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# బీట్‌రూట్‌ను రోజూ ఎందుకు తినాలో తెలుసా..?

## కారణం తెలిస్తే వెంటనే తినడం మొదలుపెడతారు..!



బీట్‌రూట్ అంటే చాలా మందికి ఇష్టం ఉండదు. దీని రుచి చాలా మందికి నచ్చదు. అలాగే బీట్‌రూట్‌ను ముట్టుకుంటే చాలు రంగు అంటుతుంది. కనుక దీన్ని తినేందుకు చాలా మంది అంత ఇష్టతను ప్రదర్శించరు. అయితే వాస్తవానికి బీట్‌రూట్‌ను సూపర్ ఫుడ్ అని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇందులో మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి. అనేక విటమిన్లు, మినరల్స్ బీట్‌రూట్‌లో ఉంటాయి. కనుక బీట్‌రూట్‌ను తినాలని వారు సూచిస్తున్నారు. బీట్‌రూట్‌ను రోజూ తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని వారు అంటున్నారు. బీట్‌రూట్‌లో నైట్రేట్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతాయి. దీంతో రక్తనాళాలు వెడల్పుగా మారుతాయి. దీని వల్ల రక్త సరఫరాకు ఉండే అడ్డంకులు తొలగిపోయి రక్తం సరిగ్గా సరఫరా అవుతుంది. దీంతో బీపీ నియంత్రణలోకి వస్తుంది.

### గుండె జబ్బులు రావు..

బీట్‌రూట్‌ను తినడం వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టుల అధ్యయనాల్లో వెల్లడైంది. కనుక బీట్‌రూట్‌ను రోజూ తింటే గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. బీట్‌రూట్‌లో అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని, వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల కణాలు డ్యామేజ్ అవకుండా చూసుకోవచ్చు. అలాగే తీవ్రమైన వ్యాధులైన క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. బీట్‌రూట్ గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ చాలా తక్కువ. అలాగే ఫైబర్ కూడా సమృద్ధిగా ఉంటుంది. కనుక బీట్ రూట్‌ను తింటే బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి. డయాబెటిస్ ఉన్నవారు బీట్‌రూట్‌ను తింటుంటే రక్తంలో చక్కెర స్థాయిలను చాలా సులభంగా మేనేజ్ చేసుకోవచ్చు. డయాబెటిస్‌ను అదుపు చేయవచ్చు.

### బరువు తగ్గవచ్చు..

బీట్‌రూట్‌లో ఉండే నైట్రేట్లు మన శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతాయి. దీంతో ఇవి మెదడుకు రక్త సరఫరాను పెంచుతాయి. దీని వల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుంది. మెదడు యాక్టివ్‌గా మారుతుంది. ఉత్సాహంగా పనిచేస్తారు. చురుగ్గా ఉంటారు. మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. అధిక బరువు తగ్గాలని చూస్తున్నవారికి బీట్‌రూట్ ఎంతో మేలు చేస్తుంది. దీన్ని తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. బరువు తగ్గాలని చూస్తున్నవారు కచ్చితంగా బీట్‌రూట్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి.

### జీర్ణ వ్యవస్థ పనితీరుకు..

బీట్‌రూట్‌లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీంతో శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. అలాగే వ్యాధులను తగ్గిస్తుంది. దీంతో సీజనల్‌గా వచ్చే వ్యాధులకు అడ్డుకట్ట వేయవచ్చు. ముఖ్యంగా దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. బీట్‌రూట్‌ను రోజూ తినడం వల్ల లివర్ శుభ్రంగా మారుతుంది. లివర్‌లోని వ్యర్థాలు బయటకు పోతాయి. శరీరం కూడా అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. బీట్‌రూట్‌లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. ముఖ్యంగా మలబద్దకం తగ్గుతుంది. మలబద్దకం సమస్య ఉన్నవారు రోజూ బీట్‌రూట్ ను తింటే త్వరగా ఆ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. ఇలా బీట్‌రూట్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.



# మీ జుట్టుకు రక్షణ ఈ పొడులే!

ఆయుర్వేదంలో జుట్టును సంరక్షించుకోవటానికి అనేక పద్ధతులు ఉన్నాయి. వీటిలో హెయిర్‌మాస్క్‌లను తయారుచేసుకోవటం ఒక ప్రధానమైన అంశం. ఈ హెయిర్‌మాస్క్‌ను ఎలా తయారుచేసుకోవాలో చూద్దాం..

### తయారీ విధానం

మన జుట్టును సంరక్షించే అనేక రకాల పౌడర్లు మనకు అందుబాటులో ఉన్నాయి. వీటిని ఒక గిన్నెలోకి తీసుకొని.. వాటిని నీటితో కానీ.. పెరుగుతో కానీ.. కొబ్బరినూనెతో కానీ కలపాలి. ఆ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించి 30 నిమిషాలు వదిలేయాలి. ఆ తర్వాత షాంపుతో జుట్టును కడగాలి. ఇప్పుడు ఆ పౌడర్లు ఏమిటో చూద్దాం..

### భృంగరాజ పొడి

భృంగరాజను మూలికల్లో రారాజుగా పిలుస్తారు. ఇది జుట్టును బలంగా చేస్తుంది. జుట్టు ఊడిపోకుండా కాపాడుతుంది. కొందరిలో జుట్టు తెల్లపడకుండా అడ్డుకుంటుంది.

### ఉసిరి పొడి

ఉసిరి పొడిలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇది జుట్టు నిగనిగలాడేలా చేస్తుంది. జుట్టు బలంగా పెరగటానికి ఉపకరిస్తుంది.

### వేప పొడి

కొందరికి మాడుపై బ్యాక్టీరియా చేసి రకరకాల సమస్యలు ఏర్పడుతూ ఉంటాయి. దురద పెడుతూ ఉంటుంది. ఈ సమస్యలకు వేప పొడి మంచి పరిష్కారమని చెప్పాలి.

### మందార పొడి


మందారంలో విటమిన్స్, అమినో యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి జుట్టు ఊడిపోకుండా రక్షిస్తూ ఉంటాయి.

### మెంతి పొడి

మెండి పొడిలో ప్రొటీన్, నికోటినిక్ యాసిడ్‌లు ఉంటాయి. ఇవి జుట్టు ఉడిపోకుండా రక్షణ కవచంలా పనిచేస్తాయి. మెంతి పొడిని పెరుగుతో కలిపి రాస్తే అనేక ప్రయోజనాలు ఉంటాయి.

### కుంకుడు పొడి

జుట్టులో ఉండే దుమ్మును తొలగించటంలో కుంకుడు పొడి ప్రధానమైన పాత్ర పోషిస్తుంది. దీని వల్ల జుట్టులో సహజంగా ఉండే నూనెలకు ఎటువంటి ప్రమాదం ఉండదు. షికాకాయ్ పొడి కూడా జుట్టు ఆరోగ్యంగా పెరగటానికి ఉపకరిస్తుంది.



# బిగిసడలిన అందాలకు అద్భుతమైన వ్యాయామాలు

అందానికి మగువలు ఇచ్చే ప్రాధాన్యం అంతాఇంతా కాదు. వివాహం జరిగి పిల్లలు పుట్టాక వారిలోని బిగువు కొంత సడలుతుంది. దీంతో వారిలో ఆందోళన మొదలవుతుంది. వక్షోజాలు వదలు కావడాన్ని చాలామంది జీర్ణించుకోలేరు. అయితే, ఇందుకు బోల్డన్ని కారణాలు కూడా ఉండొచ్చు. అంటే జీవనశైలి, జెనెటిక్స్, ఆరోగ్యంపైనా ఇది ఆధారపడి ఉంటుంది. ఇలాంటి వారికి 20 ఏళ్ల వయసులోనే వక్షోజాల బిగుత సడలిపోయి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. అయితే, ఈ మాత్రానికే కుంగిపోవాల్సిన అవసరం లేదు. చిన్నచిన్న వ్యాయామాల ద్వారా వదులైన వక్షోజాలను బిగుతుగా చేసుకోవచ్చు. పూర్వ స్థితికి తీసుకురావొచ్చంటున్నారు నిపుణులు. అవేంటో ఇప్పుడు చూద్దాం.

వైడ్ టు క్లోజ్ పుషప్

ఈ వ్యాయామం కోసం తొలుత పుషప్ పొజిషన్ తీసుకోవాలి. చేతులు సరిగ్గా మీ భుజాల కింద కాస్త ఎడంగా ఉండాలి. ఆ తర్వాత వ్యాయామం ప్రారంభించాలి. ఈ క్రమంలో వక్షోజాలు నేలకు తగిలేలా పుషప్స్ చేయాలి. ఆ తర్వాత మళ్లీ పైకి లేవాలి. ఇలా కిందికిపైకి 15 రెప్స్‌తో 3 సెట్లు పూర్తిచేయాలి.

డంబెల్ బెంచ్ ప్రెస్

ఈ వ్యాయామంలో వెనక ఓ ఏటవాలు బెంచ్ లాంటిది ఉండాలి. దానికి ఆనుకుని రెండు చేతుల్లో రెండు డంబెల్స్ పట్టుకోవాలి. అరచేతులు పాదాలకు ఎదురుగా ఉండాలి. ఇప్పుడు కాళ్లను గాల్లోంచి నేలపైకి నెమ్మదిగా తీసుకొచ్చి ఊపిరి తీసుకోవాలి. ఇప్పుడు డంబెల్స్ ఉన్న చేతలను చాతీపైకి నిలువుగా తీసుకురావాలి. ఈ క్రమంలో డంబెల్స్ రెండు ఒకదాన్ని ఒకటి నెమ్మదిగా తాకాలి. అంటే చేతులు 'వి' ఆకారంలో కదలాలన్నమాట. ఆ తర్వాత చేతులను నెమ్మదిగా కిందికి దించాలి. ఇప్పుడు శ్వాసను విడిచిపెట్టాలి. ఆ తర్వాత మళ్లీ మునుపటిలా చేయాలి. ఇలా 15 రెప్స్‌తో 3 సెట్లు చేయాలి.

ఇంక్లైన్ డంబెల్ ఫ్లై

డంబెల్ బెంచ్ ప్రెస్‌లానే దీనిని కూడా ఏటవాలు బెంచ్ పైనే చేయాలి. రెండు చేతుల్లో రెండు డంబెల్స్ పట్టుకుని చేతులను నిటారుగా లేపాలి. ఇప్పుడు చేతులను అలాగే వెనక్కి వంచాలి. అంటే సమాంతరంగా తీసుకురావాలి. ఇప్పుడు ఒక క్షణం ఆగి శ్వాసను వదులుతూ చేతులను మళ్లీ యథాస్థానంలోకి తెచ్చుకోవాలి. దీనిని కూడా మూడుసెట్లుగా చేయాలి.

కేబుల్ క్రాసోవర్


ఇందులో మిషన్ పుల్లీ హ్యాండిళ్లను కిందకు లాగాల్సి ఉంటుంది. ఇందుకోసం మొదట మిషన్ రెండు వైపులా పుల్లీలను హై లెవల్‌కు సెట్ చేసుకోవాలి. అలాగే, బరువును సర్దుబాటు చేసుకోవాలి. తొలుత తేలికైన బరువుతో ప్రారంభించి ఆ తర్వాత సౌకర్యంగా అనిపిస్తే బరువును పెంచుకుంటూ పోవచ్చు. మిషన్ మధ్యలో నిలబడి పాదాలను భుజం వెడల్పులో ఉండేలా చూసుకోవాలి. ఇప్పుడు కుడి కాలిని ఒక అడుగు ముందుకు వేసి పుల్లీలను లాగాలి. ఈ క్రమంలో నడుమును కూడా కొంచెం వంచి చాతీ కండరాలు సాగినట్టు అనిపించే వరకు చేతులను చాచాలి. ఊపిరి పీల్చుకుని తిరిగి యథాస్థానానికి రావాలి. ఇలా 15 రెప్స్ చేయాలి.

కోబ్రా పోజ్

ఈ వ్యాయామంలో పొట్టను నేలకు ఆనించి పడుకోవాలి. ఆ తర్వాత అరచేతులను నేలకు ఆన్చాలి. ఆపై నేలను నెడుతూ తలను నెమ్మదిగా పైకి లేపాలి. అలా నడుమును కదపకుండా చాతీభాగం వరకు లేపాలి. ఈ క్రమంలో ఊపిరి పీల్చుకోవడం మర్చిపోకూడదు. తిరిగి ప్రారంభ స్థానానికి వచ్చే వరకు మూడు సెకన్ల పాటు అలాగే ఉండాలి. ఇవి కూడా మూడు సెట్స్ చేయాలి. ఈ వ్యాయామాలను క్రమం తప్పకుండా చేయడం ద్వారా వక్షోజాలను తిరిగి పూర్వస్థితికి తీసుకొచ్చుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# పేదరికం కష్టాల నుంచి... బిలియనీర్ స్థాయి వరకు...

ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive




## మై హోమ్స్ రామేశ్వరరావు విజయ ప్రస్థానం

MY HOME GROUP




మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి




మొదటి పేజీ తరువాయి

### హైదరాబాద్‌కు రాక

పట్టుదలతో పాఠశాల విద్యను పూర్తి చేసిన ఆయన, ఎలాగైనా డాక్టర్ కావాలనే లక్ష్యంతో హైదరాబాద్‌కు వచ్చారు. ఇక్కడ ప్రభుత్వ పొట్టి శ్రీరాములు నెహ్రూ హోమియోపతి వైద్య కళాశాలలోసీటు సంపాదించి, విజయవం తంగా హోమియోపతిలో గ్రాడ్యుయేషన్ (బీహెచ్ ఎంఎస్) పూర్తి చేశారు. హైదరాబాద్ వచ్చిన కొత్తలో ఆయనకు ఉండటానికి సరైన వసతి లేదు. కాలేజీ హాస్టల్‌లోనే ఉంటూ చదువుకునేవారు. ఆ రోజుల్లో జేబులో తగినంత డబ్బు లేక, కనీస అవసరాల కోసం కూడా ఎంతో పొదుపుగా జీవించాల్సి వచ్చేది. కాలేజీ రోజుల్లోనే ఆయనలోని నాయకత్వ లక్షణాలు బయటపడ్డాయి. విద్యార్థుల సమస్యలపై, హాస్టల్ వసతులపై నిలదీస్తూ ఆయన విద్యార్థి సంఘం నాయకుడిగా ఎదిగారు. ఎన్నో సమ్మెలు, ధర్నాలకు నాయకత్వం వహించారు. ఈ విద్యార్థి రాజకీయాల వల్లే ఆయనకు హైదరాబాద్‌లోని పలువురు రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలతో పరిచయాలు ఏర్పడ్డాయి. ఈ పరిచయాలే భవిష్యత్తులో ఆయన వ్యాపార రంగానికి పునాదిగా మారాయి. అంతేకాదు కాలేజీ రోజుల్లో పడిన కష్టాలు, చేసిన పోరాటాలే ఆయనలో జీవితంపై ఒక బలమైన అవగాహనను, భవిష్యత్తులో పెద్ద వ్యాపార సామ్రాజ్యాన్ని నడిపించే మేనేజ్‌మెంట్ నైపుణ్యాలను పెంచాయి. చిన్నప్పుడు చదువు కోసం అన్ని కష్టాలు పడ్డారు కాబట్టే, నేడు ఆయన విద్యా రంగానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తూ అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన 'మెరు ఇంటర్నేషనల్ స్కూల్' ను స్థాపించి వేలాది మంది పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారు.

### చిన్న గదిలో క్లినిక్ ప్రారంభం

హోమియోపతి వైద్య విద్య పూర్తి కాగానే, ఆయన హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్‌నగర్ చౌరస్తా సమీపంలో ఒక చిన్న గదిని అద్దెకు తీసుకుని క్లినిక్‌ను ప్రారంభించారు.ఆ రోజుల్లో దిల్‌సుఖ్‌నగర్ ప్రాంతం ఇప్పుడంతగా అభివఅద్ధి చెందలేదు.తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందించడంతోచుట్టుపక్కల గ్రామాలు, ప్రాంతాల నుండి రోగులు ఆయన క్లినిక్‌కు వచ్చేవారు. తక్కువ సమ యంలోనే ఆయన నమ్మకమైన డాక్టర్‌గా పేరొందారు.డాక్టర్‌గా మంచి పేరు వచ్చిన ప్పటికీ, హోమియోపతి వైద్యం ద్వారా వచ్చే ఆదాయం చాలా పరిమి తంగా ఉండేది. నెలకు కేవలం కొన్ని వేల రూపాయల (సుమారు రూ. 15,000 లోపు) ఆదాయంతోనే ఆయన కుటుంబం గడవాల్సి వచ్చేది. ఆయన క్లినిక్‌కు వచ్చే రోగులలో సాధారణ ప్రజలతో పాటు కొందరు స్థానిక ల్యాండ్ డెవలపర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు కూడా ఉండేవారు.మందులు ఇస్తూనే, రామేశ్వరరావు వారితో హైదరాబాద్‌లో భూముల వ్యాపారం, రియల్ ఎస్టేట్ రంగం ఎలా అభివఅద్ధి చెందుతోంది అనే విషయాలను అడిగి తెలుసుకు నేవారు. రోగులతో మాట్లాడే క్రమంలోనే ఆయనకు రియల్ ఎ స్టేట్ రంగంపై ఆసక్తి పెరిగింది. డాక్టర్‌గా కేవలం రోగాలను మాత్రమే నయం చేయగలనని, కానీ పెద్ద ఎత్తున నలుగురికీ ఉపాధి కల్పించా లన్నా, ఆర్థికంగా స్థిరపడాలన్నా వ్యాపార రంగమే స రైనదని ఆయన భావించారు.

### దశను మార్చిన ఒక్క 'సాహసం'!

క్లినిక్ నడుపుతున్న రోజుల్లోనే ఆయన క్లినిక్‌కు వచ్చే ఒక స్నేహితుడు/ రోగి హైదరాబాద్ శివార్లలో భూముల ధరలు పెరుగుతు న్నాయని, పెట్టుబడి పెట్టడం మంచిదని సలహా ఇచ్చారు. అప్పటికి రామేశ్వర రావు దగ్గర అంత పెద్ద మొత్తం లేదు. కానీ నగర విస్తరణను అంచనా వేసి, ఎంతో కష్టపడి రూ.50,000 సమకూర్చారు.ఆ డబ్బుతో హైదరాబాద్ తూర్పు ప్రాంతంలో (దిల్ సుఖ్‌నగర్ లేదా హయాత్‌నగర్ పరిసరాల్లో) ఒక చిన్న భూమిని కొనుగోలు చేశారు. ల్యాండ్ కొన్న కొద్ది కాలానికే ఆ ప్రాంతంలో ఊహించని విధంగా అభివఅద్ధి జరిగి, భూమి ధరలు ఆకాశా న్నంటాయి. ఆయన కొన్న భూమి విలువ ఏకంగా మూడు రెట్లు (300%) పెరిగింది. ఈ మొదటి విజయమే ఆయనకు రియల్ ఎస్టేట్ రంగంపై పూర్తి నమ్మకాన్ని, ధైర్యాన్ని ఇచ్చింది. మొదటి డీల్‌తో వచ్చిన లాభాన్ని చూసి, కేవలం క్లినిక్‌కే పరిమితం కాకుండా పెద్ద ఎత్తున రియల్ ఎస్టేట్‌వ్యాపారం చేయాలని నిర్ణయించుకున్నారు. అలా 1981లో "మై హోమ్ కన్స్ట్రక్షన్స్" సంస్థకు పునాది పడింది. ఆ రోజుల్లో రియల్ ఎస్టేట్ రంగంలో నాణ్యత లోపం, డెలివరీలో ఆలస్యం వంటి సమస్యలు ఎక్కువగా ఉండేవి. రామేశ్వరరావు "నాణ్యత, సమయపాలన, కస్టమర్ నమ్మకం"అనే మూడు సూత్రాలను తన వ్యాపార నినాదాలుగా మార్చుకున్నారు. దిల్‌సుఖ్‌నగర్, సరూర్‌గర్‌పరిసర ప్రాంతాలలో చిన్న చిన్న అపార్ట్ మెంట్ ప్రాజెక్ట్‌లతో ప్రస్థానాన్ని ప్రారంభిం చారు. వారు నిర్మించిన ఇళ్ల నాణ్యత చూసి కస్టమర్లు మై హోమ్ సంస్థను నమ్మడం మొదలు పెట్టారు. 1990ల చివరలో మరియు 2000ల ప్రారంభంలో హైదరాబాద్‌లో ఐటీ రంగం రాబోతోందని ఆయన ముందే ఊహిం చారు. పశ్చిమ హైదరాబాద్ (గచ్చిబౌలి, మాదాపూర్, మియాపూర్) వైపు భూములు సేకరించి భారీ మైండ్ స్పేస్ ప్రాజెక్ట్‌లు, మెగా గేటెడ్ కమ్యూనిటీలను నిర్మించారు. మి యాపూర్‌లో నిర్మించిన 'మై హోమ్ జ్యువెల్' సుమారు 2,000 పైగా ఫ్లాట్లతో అప్పట్లోనే హైదరాబాద్‌లోనే అతిపెద్ద గేటెడ్ కమ్యూనిటీలలో ఒకటిగా రికార్డు సఅష్టించింది. ఆ తర్వాత వచ్చిన విహంగ, అవతార్, భూజా, క్రిస్కా వంటి ప్రాజెక్ట్‌లు మై హోమ్ బ్రాండ్‌ను లగ్జరీకి కేరాఫ్ అడ్రస్‌గా మార్చేశాయి.

### సొంతంగా సిమెంట్ ప్లాంట్

మై హోమ్ కన్స్ట్రక్షన్స్ ద్వారా భారీ అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలు నిర్మిస్తున్నప్పుడు సిమెంట్ కొరత, ధరల హెచ్చుతగ్గులు ప్రధాన సవాలుగా మారాయి. నిర్మాణ రంగంలో నాణ్యత తగ్గ కూడదంటే సొంతంగా సిమెంట్ ప్లాంట్ ఉండాలని ఆయన భావించారు. దీనినే వ్యాపార పరిభాషలో 'బ్యాక్‌వర్డ్ ఇంటిగ్రేషన్' అంటారు. అంటే మన వ్యాపారానికి కావలసిన ముడిసరుకును మనమే తయారు చేసుకోవడం. 1998లో నల్గొండ జిల్లా (ప్రస్తుతం సూర్యాపేట) మేళ్లచెరువు వద్ద లభ్యమయ్యే నాణ్యమైన సున్నపురాయి నిల్వలను గుర్తించి, అక్కడ మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఎంహెచ్ ఐసీఎల్) సంస్థను స్థాపించారు. మార్కెట్లోకి 'మహా సిమెంట్' పేరుతో ప్రవే శించారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకపోవడంతో, అతి తక్కువ కాలంలోనే బిల్డర్లు, సాధారణ ప్రజల నమ్మకాన్ని ఈ బ్రాండ్ సొంతం చేసుకుంది. మహా సిమెంట్ వఅద్ధిని గమనించిన ఐర్లాండ్‌కు చెందిన అంతర్జాతీయ సిమెంట్ దిగ్గజం సీఆర్ హెచ్ పీఎల్‌సి, 2008లో మై హోమ్ ఇండస్ట్రీస్‌లో 50% వాటాను భారీ పెట్టుబడితో కొనుగోలు చేసింది. ఈ భాగస్వామ్యంతో అంతర్జాతీయ స్థాయి సాంకేతికత, మేనేజ్‌మెంట్ పద్ధతులు తోడై మహా సిమెంట్ ఉత్పత్తి సామ ర్థ్యం ఐదు రెట్లు పెరిగింది. ప్రారంభంలో ఏడాదికి కొన్ని లక్షల టన్నుల సామర్థ్యంతో మొదలై, నేడు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లోని ప్లాంట్ల ద్వారా ఏడాదికి 10 మిలియన్ టన్నులకు (1 కోటి టన్నులు) పైగా సిమెంట్ ఉత్పత్తి చేసే స్థాయికి ఎదిగింది.ప్రస్తుతం మహా సి మెంట్ కేవలం తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా తమిళనాడు, కర్ణాటక, కేరళ, మరియు ఒడిశా రా ష్ట్రాల్లో కూడా అత్యధికంగా అమ్ముడయ్యే టాప్ సిమెంట్ బ్రాండ్లలో ఒకటిగా నిలిచింది.

### మీడియా రంగంపై దృష్టి

రియల్ ఎస్టేట్ మరియు సిమెంట్ రంగాలలో తిరుగులేని ఆధిపత్యాన్ని సాధించిన తర్వాత, డాక్టర్ జూపల్లి రామేశ్వరరావు సమాజంలో అత్యంత ప్రభావవంతమైన మీడియా మరియు వినోద రంగం పై దఅష్టి పెట్టారు. మీడియా రంగంలోకి ప్రవేశించే వ్యూహంతో మై హోమ్ గ్రూప్ మొదట ప్రముఖ తెలుగు న్యూస్ ఛానెల్ అయిన 10టీవీ లో పెట్టుబడులు పెట్టింది. ఆ తర్వాత ఈ ఛానెల్ మెజారిటీ వాటాలను మరియు పూర్తి నిర్వహణ బాధ్యతలను మై హోమ్ గ్రూప్ తన చేతుల్లోకి తీసుకుంది. 2018 ఆగస్టులో మై హోమ్ గ్రూప్ మీడియా రంగంలోనే ఒక అతిపెద్ద సంచలనానికి తెరలేపింది. టీవీ9 నెట్‌వర్క్‌ను నడుపుతున్న 'అసోసియేటెడ్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెట్ (ఏబీసీఎల్) లోని మెజారిటీ వాటాలను (సుమారు 90% పైగా) మై హోమ్ గ్రూప్ (అల్తేదో మీడియా ద్వారా) మరియు మేఘా ఇంజనీరింగ్ (ఎంఈఐఎల్) సంస్థలు కలిసి కొనుగోలు చేశాయి. కేవలం తెలుగులోనే కాకుండా కన్నడ, మరాఠీ, గుజరాతీ, బెంగాలీ మరియు దేశంలోనే నంబర్ 1 హిందీ న్యూస్ ఛానెల్ అయిన టీవీ9 భారత్‌వర్ష్ లతో కూడిన దేశంలోనే అతిపెద్ద న్యూస్ నెట్‌వర్క్ మై హోమ్ గ్రూప్ భాగస్వామ్యంలోకి వచ్చింది.

### గీతా ఆర్ట్స్‌తో కలిసి ఆహా ఓటీటీ ప్లాట్‌ఫామ్ ప్రారంభం

కరోనా సమయంలో డిజిటల్ వినోదానికి ఉన్న క్రేజ్‌ను మై హోమ్ గ్రూప్ ముందే గుర్తించింది. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ 'గీతా ఆర్ట్స్' సంస్థతో చేతులు కలిపి 2020లో పూర్తిగా తెలుగు కంటెంట్‌తో ఆహా ఓటీటీ ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభించారు. ఈ జాయింట్ వెంచర్‌లో మై హోమ్ గ్రూప్ భారీగా పెట్టుబడులు పెట్టింది. ప్రస్తుతం 'ఆహా' తెలుగుతో పాటు తమిళం లోనూ విస్తరించి, కోట్లాది మంది సబ్‌స్క్రైబర్లతో ప్రాంతీయ ఓటీటీ రంగంలో దూసుకుపోతోంది. ఈ విధంగా కేవలం ఇళ్లు నిర్మించడమే కాకుండా, ప్రజల ఆలోచనలను ప్రభావితం చేసే వార్తా రంగంలోనూ , వారిని అలరించే వినోద రంగంలోనూ మై హోమ్ గ్రూప్ తన విజయకేతనాన్ని ఎగరవేసింది.

### సామాజిక, ఆధ్యాత్మిక రంగాల్లో ప్రవేశం

డాక్టర్ జూపల్లి రామేశ్వరరావు వ్యాపారవేత్తగానే కాకుండా సామాజిక, ఆధ్యాత్మిక రంగాలలో కూడా ఎంతో చురుగ్గా పాల్గొంటున్నారు.రామేశ్వరరావు జీవితంలో ఆధ్యాత్మికతకు చాలా పెద్ద పీట వేశారు. ముఖ్యంగా ప్రముఖ వైష్ణవ గురువు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చినజీయర్ స్వామికి ఆయన పరమ భక్తుడు. హైదరాబాద్ శివార్లలోని ముచ్చింతల్ (శ్రీరామనగరం) లో నిర్మించిన 216 అ డుగుల శ్రీ రామానుజాచార్యుల విగ్రహం (స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ) నిర్మాణంలో రామేశ్వరరావు మరియు మై హోమ్ గ్రూప్ అత్యంత కీలక పాత్ర పోషించారు. 11వ శతాబ్దపు సామాజిక సంస్కర్త అయిన రామానుజాచార్యుల సందేశాన్ని (సమాజంలో అందరూ సమానులే అనే భావనను) ప్రపంచానికి చాటడానికి ఈ కేంద్రాన్ని నిర్మించారు. ఈ ప్రాజెక్ట్ కోసం మై హోమ్ గ్రూప్ వందల కోట్ల రూపాయల విరాళాన్ని అందించడమే కాకుండా, నిర్మాణ పనులన్నింటినీ దగ్గరుండి ప ర్యవేక్షించింది.

### పవిత్రమైన గురుశిష్య బంధం

డాక్టర్ జూపల్లి రామేశ్వరరావు మరియు శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామి మధ్య ఉన్న గు రు-శిష్య బంధం చాలా ప్రత్యేకమైనది మరియు పవిత్రమైనది. ఒక సాధారణ వ్యాపారవేత్త స్థా యి నుండి స్వామివారికి అత్యంత ఆప్తుడిగా, ప్రధాన శిష్యుడిగా రామేశ్వరరావు మారడం వెనుక ఉన్న ఆధ్యాత్మిక ప్రస్థానం అత్యంత ఆసక్తికరమైంది. 1970ల చివరలో మరియు 1980ల ప్రారంభంలో ఇద్దరి ప్రస్థానాలు హైదరాబాద్‌లోనే మొదలయ్యాయి. రామేశ్వరరావు హోమియోపతి క్లినిక్ ముగించుకుని రియల్ ఎస్టేట్ రంగంలోకి (1981) అడుగుపెడుతున్న సమయంలోనే, శ్రీ చినజీయర్ స్వామి 1980లో సన్యాస ఆశ్రమాన్ని స్వీకరించి వైష్ణవ ధర్మ ప్రచారాన్ని ప్రారంభించారు. వేద సంస్కఅతి, ఆధ్యాత్మిక కార్యక్రమాల పట్ల రామేశ్వరరావుకు చిన్నప్పటి నుంచే మ క్కువ ఉండేది. ఈ క్రమంలోనే ఒక ఆధ్యాత్మిక సత్సంగంలో ఆయనకు చినజీయర్ స్వామితో మొదటి పరిచయం ఏర్పడింది. సాధారణంగా వ్యాపారవేత్తలలో ఉండే అహంకారం రామేశ్వరరావులో లేకపోవడాన్ని స్వామివారు గమనించారు. తన వ్యాపార ఎదుగుదల అంతా భగవంతుడి కఅ పే అని నమ్మే రామేశ్వరరావు నిరాడంబరత, గురుభక్తి స్వామివారిని ఎంతగానో ఆకట్టుకున్నా యి. తన ఉద్యోగులను సొంత కుటుంబ సభ్యుల్లా చూసుకునే ఆయన గుణం స్వామివారికి మ రింత నచ్చింది. రామేశ్వరరావు హోమియోపతి డాక్టర్ కావడంతో, తన సంపాదనను పేద ప్రజల ఆరోగ్య సేవలకు ఉపయోగించాలని అనుకున్నారు. చినజీయర్ స్వామి వారి సామాజిక సేవాదఅక్పథానికి ఆకర్షితులైన రామేశ్వరరావు .. స్వామివారి జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ (జేఈటీ) లోభాగస్వామి అయ్యారు. ఇద్దరి కలయికతో శంషాబాద్ సమీపంలోని జివా (జీవా) ఆశ్రమంలో జేఐఎంఎస్ హోమియోపతి ఆసుపత్రి మరియు మెడికల్ కాలేజీని స్థాపించి, వేలాది మంది పేదల కు ఉచిత వైద్యం అందించడం ప్రారంభించారు. ఈ గురు-శిష్య బంధానికి ఒక చారిత్రాత్మక నిదర్శనం.. ముచ్చింతల్‌లో నిర్మించిన 216 అడుగుల శ్రీ రామానుజాచార్యుల విగ్రహం. 11వ శతాబ్దంలోనే సమాజంలో అందరూ సమానులే అని చాటిన రామానుజాచార్యుల విగ్రహాన్ని ప్రతి ష్టించాలనేది స్వామివారి సంకల్పం. ఆ గురువుగారి కలని నిజం చేయడానికి రామేశ్వరరావు ముచ్చింతల్‌లో తన సొంత 45 ఎకరాల అత్యంత విలువైన భూమిని గురుదక్షిణగా సమర్పించారు. మై హోమ్ గ్రూప్ సాంకేతిక, ఆర్థిక బలగాలన్నింటినీ ఉపయోగించి, స్వామివారి పర్యవేక్షణలో ఆ అద్భుతమైన క్షేత్రాన్ని నిర్మించారు. ఈ రోజు రామేశ్వరరావు కేవలం ఒక వ్యాపారవేత్తగానే కాకుండా, చినజీయర్ స్వామి ప్రతి ఆధ్యాత్మిక యాత్ర లోనూ, సేవా కార్యక్రమాల్లోనూ అగ్రభాగాన ఉంటూ ఒక ఆదర్శ శిష్యుడిగా కొనసాగుతున్నారు.

### నేత్ర విద్యాలయం, క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులు

శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చినజీయర్ స్వామి మార్గదర్శకత్వంలో, డాక్టర్ జూపల్లి రామేశ్వరరావు మై హోమ్ గ్రూప్ భాగస్వామ్యంతో నడుస్తున్న రెండు అద్భుతమైన సామాజిక సేవా కార్యక్రమాల (నే త్ర విద్యాలయం మరియు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులు) వివరాలీవిధంగా వున్నాయి. దఅష్టి లోపం ఉన్న (అంధులైన) పిల్లల జీవితాల్లో అక్షరాల వెలుగులు నింపడానికి నేత్ర విద్యాలయ పేరుతో విద్యాసంస్థను స్థాపించారు. సాధారణ బ్రెయిలీ లిపికే పరిమితం కాకుండా, ఈ పిల్లల కు ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్ల ద్వారా ప్రత్యేక సాఫ్ట్‌వేర్ సాయంతో ఆధునిక డిజిటల్ విద్యను అందిస్తున్నారు. ఇక్కడ చదువుకునే వందలాది మంది అంధ విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు నాణ్యమైన భోజనం, హాస్టల్ వసతిని కల్పిస్తున్నారు.కేవలం స్కూల్ విద్యకే పరిమితం కాకుండా, అంధ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నేత్ర విద్యాలయం డిగ్రీ మరియు పీజీ కాలేజీని కూడా నడుపుతున్నారు. ఇక్కడి విద్యార్థులు నేడు టెక్నాలజీ రంగంలో నార్మల్ స్టూడెంట్స్‌తో పోటీ పడుతు న్నారు. మహిళల్లో వచ్చే క్యాన్సర్ వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించి, వారి ప్రాణాలను కాపాడాలనే ఉద్దేశంతో "ఆరోగ్య వికాస్" అనే కార్యక్రమం ద్వారా ఈ ఉచిత క్యాంపులను నిర్వహిస్తున్నారు.ముఖ్యంగా గర్భాశయ క్యాన్సర్ , రొమ్ము క్యాన్సర్ ల బారిన పడుతున్న గ్రామీణ మహిళల కో సం ఈ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. మై హోమ్ గ్రూప్ మరియు విరాళాల సాయంతో అధు నాతన మెడికల్ ఎక్విప్‌మెంట్ (మ్యామోగ్రామ్, స్క్రీనింగ్ మిషన్లు) కలిగిన ప్రత్యేక బస్సులను గ్రామీణ ప్రాంతాలకు పంపి పరీక్షలు చేయిస్తారు. ఒకవేళ స్క్రీనింగ్‌లో ఎవరికైనా క్యాన్సర్ లక్షణాలుబయటపడితే, వారికి తదుపరి చికిత్స మరియు ఆపరేషన్ల కోసం జీయర్ ట్రస్ట్ మరియు మై హోమ్ సంస్థలు ఆర్థిక సాయాన్ని అందించి ఆదుకుంటాయి. వ్యాపారం ద్వారా వచ్చే లాభాలను స మాజంలో అత్యంత అవసరమైన ఇటువంటి విద్య, ఆరోగ్య రంగాలకు ఖర్చు చేస్తూ.. ఈ గురు-శిష్యుల బంధం వేలాది మంది జీవితాల్లో మార్పు తీసుకువస్తోంది.చిన్నప్పుడు చదువు కోసం తాను పడ్డ కష్టాలను మనసులో ఉంచుకుని, పేద విద్యార్థులకు నాణ్యమైన చదువు అందించడానికి ప్రాధాన్యత ఇస్తున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో మరియు వారి సిమెంట్ ఫ్యాక్టరీలు ఉన్న పరిసర ప్రాంతాలలోని పిల్లల కోసం పాఠశాలలను నడుపుతున్నారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్యాసంస్థలను స్థాపించి, కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ ఆర్) కింద ఎందరో పేద, ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉచిత మరియు రాయితీలతో కూడిన విద్యను అందిస్తున్నారు.

### గ్రామాల్లో ఉచితవైద్య శిబిరాలు

హోమియోపతి డాక్టర్‌గా కెరీర్ ప్రారంభించిన వ్యక్తి కావడం వల్ల ఆరోగ్య రంగంపై ఆయనకు ప్రత్యేక శ్రద్ధ ఉంది. మై హోమ్ ఇండస్ట్రీస్ మరియు కన్‌స్ట్రక్షన్ సైట్స్ పరిసర గ్రామాల్లో క్రమం తప్పకుండా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తారు.తమ సొంత ఊరైన కుడ్కిల్లాతో పాటు తెలంగాణలోని పలు గ్రామాలను దత్తత తీసుకుని తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ వంటి కనీస వసతులను కల్పించారు. మై హోమ్ నిర్మించే ప్రతి గేటెడ్ కమ్యూనిటీలో పచ్చదనానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తారు.వారి 'మహా సిమెంట్' ఫ్యాక్టరీల పరిసరాల్లో వేలాది మొక్కలను నాటడం, నీటి పునరుత్పాదక పద్ధతులను పాటించడం ద్వారా పర్యావరణ సమతుల్యతకు కఅషి చేస్తున్నారు. ఒక సాధారణ హోమియోపతి డాక్టర్‌గా మొదలై... వేల కోట్ల సామ్రాజ్యాన్ని నిర్మించి, సంపాదించిన దాంట్లోఅధిక భాగాన్ని దైవకార్యాలకు, సామాజిక సేవలకు ఉపయోగిస్తూ డాక్టర్ జూపల్లి రామేశ్వరరావుఆదర్శంగా నిలుస్తున్నారు.

### జీవా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్

రామేశ్వరరావు స్వతహాగా హోమియోపతి డాక్టర్ కావడం వల్ల, పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో అత్యుత్తమ వైద్యం అందించాలనే లక్ష్యంతో హైదరాబాద్ శివార్లలోని శంషాబాద్ (ముచ్చింతల్) వద్ద జీవా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ పేరుతో (జిమ్స్ హోమియోపతి మెడికల్ హాస్పిటల్) ఈ భారీ ఆసుపత్రిని స్థాపించారు. ఒక సాధారణ కార్పొరేట్ అల్లోపతి ఆసుపత్రికి ఏమాత్రం తీసిపోని విధంగా, అన్ని రకాల అత్యాధునిక వైద్య పరికరాలు, ల్యాబ్ వసతులతో కూడిన వంద పడకల హోమియోపతి ఆసుపత్రి ఇది. ఇక్కడికి వచ్చే నిరుపేద రోగులకు ఉచితంగా లేదా చా లా తక్కువ ఫీజులతో నాణ్యమైన హోమియోపతి మందులు, వైద్య పరీక్షలు అందిస్తారు. వైద్య సేవలతో పాటు భవిష్యత్తు తరాలకు నాణ్యమైన హోమియోపతి విద్యను అందించడానికి ఇక్కడ జిమ్స్ హోమియోపతిక్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ ను కూడా నడుపుతున్నారు. ఇక్కడ చదువుకునే విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ఉంటారు. దీర్ఘకాలిక వ్యాధులు, పక్షవాతం, కీళ్లనొప్పులు వంటి సమస్యలకు హోమియోపతి ద్వారా శాశ్వత పరిష్కారాలు క నుగొనడానికి ఇక్కడ ప్రత్యేక పరిశోధన విభాగం కూడా పనిచేస్తోంది.

### గ్రామీణ సేవాకార్యక్రమాలు

ఫ్లోరైడ్ మరియు ఇతర కాలుష్య సమస్యలు ఉన్న అనేక తెలంగాణ గ్రామాలలో మై హోమ్ గ్రూప్ సొంత ఖర్చుతో ఉచిత వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తోంది.గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు మరియు మహిళలకు టైలరింగ్, కంప్యూటర్ కోర్సులు, ఎంబ్రాయిడరీ మరియు ఇతర చేతివఅత్తులలో ఉచిత శిక్షణ ఇచ్చి, వారు సొంతంగాఉపాధి పొందేలా సహాయం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు లేని చోట.. బెంచీలు, మరుగుదొడ్ల నిర్మాణం, డిజిటల్ క్లాస్ రూమ్‌ల ఏర్పాటు వంటి పనులను కార్పొరేట్ సా మాజిక బాధ్యత (సీఎస్ ఆర్) కింద చేపడుతున్నారు. వరదలు, కరువు వంటి ప్రకఅతి వైపరీత్యా లు సంభవించినప్పుడు గ్రామీణ బాధితులకు ఉచితంగా నిత్యావసర సరుకులు, బట్టలు, తాత్కాలిక వసతి కల్పించడంలో మై హోమ్ వాలంటీర్లు ముందుంటారు.ఈ విధంగా వ్యాపార సామ్రా జ్యం ఎంత విస్తరించినా, తన మూలాలను మరువకుండా గ్రామీణ ప్రాంతాల అభ్యున్నతికి డాక్టర్ జూపల్లి రామేశ్వరరావు గారు నిరంతరం తోడ్పాటునందిస్తున్నారు.

### ఆదర్శవంతమైన క్రమశిక్షణ కలిగిన కుటుంబం

మై హోమ్ గ్రూప్ అధినేత డాక్టర్ జూపల్లి రామేశ్వరరావు కుటుంబం ఒక ఆదర్శవంతమైన మరియు క్రమశిక్షణతో కూడిన వ్యాపార కుటుంబం. ఆయన తన నలుగురు కుమారులను ఉన్నత విద్యావంతులను చేయడమే కాకుండా, మై హోమ్ గ్రూప్‌లోని వివిధ కీలక రంగాల బాధ్యతలనువారికి అప్పగించారు.

డాక్టర్ జూపల్లి రామేశ్వరరావు: మై హోమ్ గ్రూప్ వ్యవస్థాపకులు మరియు గ్రూప్ చైర్మన్. వ్యాపార వ్యూహాలు, ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలను ఈయన పర్యవేక్షిస్తారు.

శ్రీమతి జూపల్లి శ్రీకుమారి: రామేశ్వరరావు గారి ధర్మపత్ని. ఆమె మై హోమ్ గ్రూప్ డైరెక్టర్లలో ఒకరిగా వ్యవహరిస్తూనే, కుటుంబ బాధ్యతలను చూసుకుంటారు. రామేశ్వరరావు గారికి నలుగురు కుమారులు ఉన్నారు. వీరంతా విదేశాలలో (ముఖ్యంగా లండన్/మాంచెస్టర్ బిజినెస్ స్కూల్స్) ఉన్నత విద్యాభ్యాసం పూర్తి చేసి, ప్రస్తుతం మై హోమ్ గ్రూప్ వ్యాపార సామ్రాజ్యాన్ని విజయవంతంగా నడిపిస్తున్నారు.

జూపల్లి రంజిత్ రావు మై హోమ్ కన్స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్. రియల్ ఎస్టేట్ రంగాన్ని ఈయనే ప్రధానంగా పర్యవేక్షిస్తారు. హైదరాబాద్‌లో మై హోమ్ 'భూజా' వంటి మైలురాయి లాంటి మెగా గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్టుల నిర్మాణంలో ఈయన కీలక పాత్ర పోషించారు.

జూపల్లి శ్యామ్ రావు మై హోమ్ గ్రూప్ డైరెక్టర్ (పూర్వపు మై హోమ్ కన్‌స్ట్రక్షన్స్ ఎండీ). ఈయన యూకేలోని మాంచెస్టర్ బిజినెస్ స్కూల్ నుండి అకౌంటింగ్ అండ్ ఫైనాన్స్‌లో ఎమ్మెస్సీ పూర్తి చేశారు. సంస్థ ఆర్థిక వ్యవహారాలు, వ్యూహాత్మక విస్తరణలు మరియు సరికొత్త ప్రాజెక్టుల లాంచింగ్ బాధ్యతలను చూసుకుంటారు.

జూపల్లి రాము రావు మై హోమ్ ఇండస్ట్రీస్ (మహా సిమెంట్) ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ మరి యు డైరెక్టర్. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి, మాంచెస్టర్ బిజినెస్ స్కూల్ నుండి ఎంబీఏ పూర్తి చేశారు. సిమెంట్ వ్యాపారంతో పాటు 'అబ్జా పవర్' మరియు పవర్ సెక్టార్ రంగాన్ని ఈయనపర్యవేక్షిస్తారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీని కలిసినప్పుడు రామేశ్వరరావుతో పాటు రాము రావు కూడా ఉన్నారు.

జూపల్లి వినోద్ రావు మై హోమ్ గ్రూప్ డైరెక్టర్. ఈయన కూడా మై హోమ్ గ్రూప్‌లోని వివిధ వ్యాపారాల నిర్వహణ మరియు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌లో కీలక పాత్ర పోషిస్తున్నారు.

రామేశ్వరరావు కుటుంబంలో సమానత్వానికి ప్రాధాన్యత ఇస్తూ, తన కోడళ్లను కూడా వ్యాపార నిర్వహణలో భాగస్వాములను చేశారు.

భార్గవి (రంజిత్ రావు భార్య): మై హోమ్ కన్సల్టెన్సీ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు.

రాజిత (రాము రావు భార్య): మై హోమ్ గ్రూప్ యొక్క హ్యూమన్ రీసోర్స్ (హెచ్ ఆర్ - మానవ వనరుల) విభాగాన్ని పర్యవేక్షిస్తున్నారు.

మేఘన (వినోద్ రావు భార్య): సంస్థ మార్కెటింగ్ మరియు కార్పొరేట్ కమ్యూనికేషన్స్ విభాగానికి హెడ్‌గా వ్యవహరిస్తున్నారు.

ఐశ్వర్య (శ్యామ్ రావు భార్య): ఉన్నత చదువులు పూర్తి చేసిన తర్వాత వ్యాపారాల్లోకి వచ్చే ఆ లోచనలో ఉన్నారు.

ఈ విధంగా జూపల్లి రామేశ్వరరావు కుటుంబ సభ్యులంతా కలిసి ఒక వ్యవస్థీకఅత కార్పొరేట్ శైలిలో మై హోమ్ గ్రూప్ వ్యాపారాలను నడిపిస్తున్నారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999